# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 5 | ఏప్రిల్, 2024 | పుటలు 22


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-7 | బహిరంగ వేదిక |
| 8-10 | ఆలంబన క్షేత్రం |
| 11 | ఏ.ఐ.ఎస్.కే.ఏ. |
| 11 | తెలంగాణ |
| 12-14 | ఆంధ్ర ప్రదేశ్ |
| 15 | ఇతర రాష్ట్రాలు |
| 16 | కులం స్నేహితులు |
| 17 | వివాహ వేదిక |
| 18 | శిష్టకరణ ఉద్యోగార్థులు |
| 19 | ప్రతిభాస్థలి |
| 19 | వ్యవస్థాపక సీమ |
| 20 | ఆరోగ్యమస్తు |
| 21 | మన సంపదలు |
| 22 | మీ మాట! |
| 22 | ఐక్యవేదిక కాలమ్ |


## శిష్ట కరణ కులం లో నేటి రాజకీయ బలహీనత

అప్పట్లో డేరింగ్ గా మన కులం లో ముందుకు వచ్చి రాజకీయంగా విజయం సాధించినవారు:-

(1) గజపతిరావు గారు 1981లో విశాఖ మొదటి మున్సిపల్ కార్పొరేటర్ గా బిజేపి పార్టీ లో గెలిచి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ అయ్యారు. మన శిష్ట కరణం కులం కే పేరు తెచ్చారు. ఆల్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ యూనియన్ జనరల్ సెక్రెటరీగా, అనేక నామినేట్ పదవులు పొందారు. నేటికీ రాజకీయంలో చక్రం తిప్పుతున్నారు.

(2) పి.ఎల్.ఎన్. పట్నాయక్ గారు కార్పొరేటర్ గా విజయం సాధించారు, విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘం చైర్మన్ అయ్యారు.

(3) బెహరా భాస్కర్ రావు గారు కార్పొరేటర్ గా గెలిచి, ప్రస్తుతం కో ఆప్షన్ మెంబర్ గా వారి కుటుంబంలో 2 కార్పొరేటర్ పదవులు గెలిపించారు. నేటికీ రాజకీయంలో చక్రం తిప్పుతున్న మన కులం లో మంచి పేరున్న నాయకులు.

(4) జయ బాబు గారు, విజయనగరం జిల్లా, పార్వతీపురం మున్సిపల్ వైస్ చైర్మన్ గా విజయం సాధించి, నేటికీ రాజకీయంలో చక్రం తిప్పుతున్న నాయకులు.

(5) దేవేశ్వరావు గారు1981లో కార్పొరేటర్ గా గెలిచి విజయం సాధించారు. ఆ రోజుల్లో రాజకీయ చక్రం తిప్పారు.

(6) 1986లో జగ్గు మహంతి సాంబమూర్తి కార్పొరేటర్ గా గెలిచి, ఆ రోజుల్లో చక్రం తిప్పారు.

(7) నామినేటెడ్ పదవులు:-

శ్రీ మంత్రి రాజశేఖర్ గారు స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు గా నేటికీ చక్రం తిప్పుతున్నారు.

పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ అప్పట్లో కాంగ్రెస్ నుండి APSEB అడ్వైజర్ కమిటీ సభ్యులు గా నామినేట్ పదవి వచ్చింది. ప్రస్తుతం బీజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు.

శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్, శిష్ట కరణం కుల కార్పొరేషన్ చైర్మన్ గా, మన కులం లో 12 మంది డైరెక్టర్లు, ఈ రోజు వరకు రాజకీయంలో చక్రం తిప్పుతున్నారు.

శ్రీమతి కూరాడ పావని:- సెన్సార్ బోర్డు సభ్యులు. అప్పట్లో నామినేట్ పదవీ వచ్చింది. బిజేపి లో సీనియర్ నాయకురాలుగా నేటికీ చక్రం తిప్పుతున్నారు.

శ్రీమతి గొడబ ప్రేమ కుమారి సెన్సార్ బోర్డు సభ్యులు అప్పట్లో నామినేటెడ్ పదవీ వచ్చింది మహిళ నాయకురాలు గా నేటికీ చక్రం చెపుతున్నారు.

శ్రీ ఆదినారాయణ గారు స్టీల్ ప్లాంట్ యూనియన్ లీడర్ గా నేటికీ చక్రం తిప్పుతున్నారు.

మరి మన కులం లో నాయకులు అవుదాం అనుకున్న వారు వారి యొక్క స్థాయిని బట్టి కార్పొరేటర్ నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు, అయ్యా అవకాశాలు ఉన్నాయని దీనికి మీకు ఉదాహరణ చెప్తున్నాను. మన శిష్ట కరణం కులం లో మంచి పొజిషన్లో ఉన్న నాయకులు ఉన్నారు, కాబట్టి మన కుల సంఘాలు వారు వారి అభిమానంతో ప్రతి రోజూ అందర్నీ ఎమ్మెల్యేగా చూడాలని డిమాండ్ చేస్తున్నారు, నేడు మన కులం లో ఐక్యత లోపం ఏర్పడ్డది, దానిని సరిదిద్దుకుంటే, అందరూ మంచి లీడర్లు అవుతారు, పార్టీతో సంబంధం లేకుండా మంచి నాయకులు తయారవుతారు, ఎందుకంటే మన కులంలో ఏ ఏరియాలో ఎక్కువ శాతం ఓట్లు ఉన్నా వారు కొంత అవకాశం ఉన్నవారు, కులాన్ని కలుపుకొని, కులంలో పేదవారికి సాయం చేసి, వారి యొక్క మనల్ని పొంది, మన కులంలో గుర్తింపు పొంది, మంచి నాయకుడిగా తయారవుతారు.


*- పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, శిష్ట కరణం కుల అభిమాని, విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు, వెల్లంకి అనందపురం మండలం భీమిలి నియోజకవర్గం*

*సెల్:- 9440747181*


## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



1) విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్లో ఉన్న, మదర్ తెరిసా సేవా సంఘం ఆర్గనైజేషన్ వారు "మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో", "అంతర్జాతీయ మహిళా దినోత్సవ" వేడుకలను "కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ & సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం మాట్లాడుతూ, మహిళలు సామాజిక రంగంలో ఎంతో ముందంజలో ఉంటున్నారు, సమాజానికి పనికివచ్చే పిల్లలుగా తీర్చిదిద్దే బాధ్యత మహిళలపై ఎంతో ఉందని, వాళ్లు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత, సామాజిక స్పృహ కలిగి ఉన్న మహిళామూర్తి, పెదతాడివాడ హైస్కూల్లో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న "పట్నాయకుని మాలతిని" మాట్లాడుతూ మహిళలు సామాజిక సేవలో ముందుండాలని, ఆ చేసిన సేవలే మన కుటుంబానికి శ్రీరామరక్షని తెలియజేశారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు & సభ్యులు కలిసి ఆమెను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ మాతృమూర్తులు, మరియు సంఘం సభ్యులు శ్రీనివాస్, శ్రావణి, సుజాత, హైమ, కాంచన తదితరులు పాల్గొన్నారు.



2) అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శ్రీమతి కుప్పిలి కీర్తిపట్నాయక్ ను విశాఖపట్నంలో గల పబ్లిక్ లైబ్రరీ లో రాష్ట్ర బిసిల ఆసోసియేషన్ ప్రజా సంఘాల ప్రెసిడెంట్ ఏర్పాటు చేసిన మహిళ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర బిసిల తరుపున ఆమె చేస్తున్న సేవాకార్యక్రమాలకు గాను ఘనంగా సన్మానం చేశారు.

3) పీఎం పాలెం శిష్టకరణాల సేవా సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి లయన్ డొంకాడ వసంత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో తన నివాసంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరికతోట చంద్రమౌళి మాట్లాడుతూ మహిళలను గౌరవింపబడిన చోట అంతా మంచే జరుగుతుందన్నారు. మహిళల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ప్రతీకగా మహిళా దినోత్సవం జరుపుకోవడం స్ఫూర్తిదాయకం అన్నారు. వైసీపీ విశాఖపట్నం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు మరికొంత మంది మహిళల ను చైతన్యవంతులను చేసి మహిళాభ్యున్నతి కి పాటుపడాలన్నారు. శ్రీమతి లయన్ డొంకాడ వసంత అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందే కోర్సుల్లో శిక్షణ పొంది స్వతహాగా ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు.



ఈ కార్యక్రమం లో శ్రీమతి దధిరావు సుభాషిణి కుమారి, శ్రీమతి ఆరికతోట శాంతి కుమారి, శ్రీమతి గొడబ గౌరీ, శ్రీమతి కంటి మహంతి వి లక్ష్మి, శ్రీమతి బగ్గం మౌనిక, శ్రీమతి బగ్గం సరోజ, శ్రీమతి మురహరిరావు పుష్ప, శ్రీమతి పోలాకి అమ్మాజీ, శ్రీమతి పోలాకి సాయి లక్ష్మి, శ్రీమతి ప్రతాపరావు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



4) మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో ఆదర్శ మహిళలకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీ శిష్టకరణ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ని నగర మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకటకుమారి, పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీమతి బొత్స ఝన్సీ సత్కరించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ వై.వీ. సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి ప్రశాంతి పట్నాయక గౌరవ పెద్దలు అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

5) 4-3-24 శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తుగా మురళినగర్ లో గల శ్రీదేవి పార్కు లో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రజాపిత అధ్యక్షురాలు బ్రహ్మకుమారి శ్రీ రామేశ్వరి అక్కయ్య అతిథిగా, విశ్రాంత ఎన్.ఎస్.టీ.ఎల్ అధికారి శ్రీ టి.వి చారి, టటూరిజం ట్రావెల్ శ్రీ మణిభూషన్, రామాలయం కమిటి మెంబర్ శ్రీమతి పద్మావతి, ఆంధ్రబ్యాంక్ రిటైర్ మానేజర్ జి. అప్పారావు, పలువురు కాలనీ వాసులు హాజరైతిరి. స్వచ్ఛందంగా సేవలు అందించి 'ఎకో వైజాగ్' లో భాగమై తీరప్రాంత పరిశుభ్రత, మరియు సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుని వారిదైన శైలిలో సేవలు అందించిన మహిళలు 30 మందికి, వారికి సహకరించి ముందుండి నడిపించిన 7 గురు పురుషులకు, మరింత ప్రోత్సాహక దిశలో నడిపించే ప్రయత్నంగా సంస్థ వారికి ఘనంగా సన్మానించుకుంది.



6) మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీమతి కూరాడ పావని గారిని సన్మానం చేసిన విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కార్యవర్గం.



7) శ్రీమతి రాజకుమారి పాత్రో ఆధ్వర్యంలో చత్తీస్ గఢ్ శిష్టకరణం అసోసియేషన్ మహిళా విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సూపర్ ఉమెన్ గా శ్రీమతి సంధ్యా రాజ్, శిష్ట క్వీన్ గా శ్రీమతి నేహా పట్నాయక్ కిరీటాన్ని దక్కించుకున్నారు. శ్రీదేవి ప్రత్యేక గౌరవం అందుకున్నారు. దివంగత లీలా పట్నాయక్ కమలా పట్నాయక్ సేవలను స్మరించుకుంటూ భావోద్వేగ క్షణాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీజీఎస్ కేఏ అధ్యక్షుడు డాక్టర్ బి.రమేశ్ పట్నాయక్ , కార్యదర్శి యు.రవి పట్నాయక్ పాల్గొన్నారు.







8) ఛత్తీస్ గఢ్ కు చెందిన మన మహిళా దిగ్గజాలను వివిధ కార్యక్రమాల్లో సన్మానించారు. ఫ్యాషన్ వరల్డ్ లో ప్రఖ్యాతి గాంచిన శ్రీమతి జయారెడ్డి నిర్వహించిన కార్యక్రమంలో శ్రీమతి రాజకుమారి పాత్రోకు ఉత్తమ మేనేజింగ్ డైరెక్టర్ అవార్డుతో, శ్రీమతి ఆర్తి పట్నాయక్ ను జెకె ఫౌండేషన్ ఎడ్యుకేషనల్ ఐకాన్ గా సత్కరించారు. 2024. శ్రీమతి ఆర్తి పట్నాయక్ ను లక్ష్య ఫౌండేషన్ ద్వారా మహిళా శక్తి సమ్మాన్ గా, ఛత్తీస్ గఢ్ ఎమ్మెల్యే శ్రీ మోతీలాల్ సాహు చేతుల మీదుగా లహోటి జ్యువెలర్స్ నిర్వహించిన సద్భావన సశక్తి మహిళా అవార్డుతో సత్కరించారు.

*మాకు సమాచారం ప్రకారం ఇవ్వడం జరిగింది. ఎమన్నా మిస్ అయితే పంపగలరు.*

*- సేకరణ -జె.వి.చంద్రబాబు*

# కీర్తి కిరీటాలు

## శ్రీమతి రాజకుమారి పాత్రోకు ఎడ్యుకేషన్ లీడర్షిప్ అవార్డు



ఏషియా పసిఫిక్ రీజియన్ ట్రైనర్స్ గిల్డ్ బ్యాంకాక్ వారు శ్రీమతి రాజకుమారి పాత్రో , తిలక్ భారతి స్కూల్స్ ఎం.డి, రాయిపూర్ వారికి 'ఎడ్యుకేషన్ లీడర్షిప్ అవార్డు 2024' అందజేశారు.

## బార్ అసోసియేషన్ లో లేడీస్ రిప్రెజెంటేటివ్ గా శ్రీమతి పద్మారాణి ఏకగ్రీవ ఎన్నిక



4-4-2024 నాడు జరగనున్న విశాఖపట్నం బార్ అసోసియేషన్ ఎన్నికలలో లేడీస్ రిప్రెజెంటేటివ్ పదవికి పోటీచేయుచున్న మన శిష్టకరణం అడ్వొకేట్ శ్రీమతి డబ్బీరు పద్మారాణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు 28-3-2024 నాడు ప్రకటించారు.


## శ్రీమతి చంద్రకళకు విమెన్స్ లీడర్ షిప్ అవార్డు

హైదరాబాదు వాస్తవ్యురాలు, సాలూరు స్వస్థలంగా గల మన శిష్టకరణం మహిళా ఉద్యోగి, హైదరాబాదులోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ (CSA) లో క్వాలిటీ మేనేజ్ మెంట్ అండ్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ (QM&OC) ప్రాజక్టు ఆఫీసరుగా పనిచేస్తున్న శ్రీమతి పక్కి చంద్రకళ 7 -3-2024 నాడు హైదరాబాదు నోవాటెల్ లో జరిగిన ఒక కార్యక్రమంలో నిర్వాహకులు హైబిజ్ టివి వారి చేతులమీదుగా విమెన్స్ లీడర్ షిప్ అవార్డు 2024 ను అందుకున్న సందర్భంగా అభినందనలు.




## బి.ఇ.డి పుస్తకానికి సహరచయితగా డా. సీతారామ కృష్ణారావు

విశాఖపట్నంకు చెందిన విద్యావేత్త డా. నాగుమంత్రి సీతారామ కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడెమి వారు బి.ఇడి విద్యార్థులకోసం ప్రచురించిన 'పెర్స్ పెక్టివ్స్ ఇన్ ఛైల్డు డెవలప్మెంటు' పుస్తకానికి సహరచయితగా వ్యవహరించడం జరిగినది.




## రోటరీక్లబ్ వైజాగ్ డెస్టినీ అధ్యక్షులుగా శ్రీ మోహనరావు ఎన్నిక

రోటరీ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని సాయిప్రియ రిసార్ట్స్ లో జరిగిన 'విజ్ఞానం – ది మేజిక్ ఆఫ్ రోటరీ' కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైజాగ్ డెస్టినీ క్లబ్ కి 2023-2024, 2024-2025 సంవత్సరాలకి అధ్యక్షులుగా మన శిష్టకరణ వ్యాపారవేత్త శ్రీ సాలూరు మోహనరావు ఎన్నికయి, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. యమ్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందుకున్నందుకు అభినందనలు.



## బీసీ కులాల సంఘ జిల్లా సెక్రటరీగా శ్రీ పి.ఎన్. మూర్తి పట్నాయక్ ఎన్నిక



విశాఖపట్నం వాస్తవ్యులు, ఆలిండియా శిష్టకరణ సంఘం కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు, విశాఖ శిష్టకరణ సంఘం కంచరపాలెం ఉపాధ్యక్షులయిన శ్రీ పొట్నూరు నరసింహమూర్తి పట్నాయక్ గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి కులాల సమాఖ్య సంక్షేమ సంఘం (రి.నెం 381/2015) విశాఖపట్నం జిల్లా సెక్రటరీగా 7-1-2024 నాడు నియమితులైనందుకు అభినందనలు.

అలాగే వైయస్సార్సిపి పార్టీలో బి.సి కమిటీలో సెక్రటరీగా నియమించడానికి శ్రీ కె.కె రాజు, విశాఖ నార్త్ నియోజకవర్గం ఇంఛార్జి 19-3-2024 నాడు సిఫారసు చేసినందుకు అభినందనలు.

## ప్రొఫెసర్ డాక్టర్ భీమారావుకు ఇన్ స్టిట్యూషన్ అవార్డు




ఒడిశా రాష్ట్ర భువనేశ్వర్ కేంద్రంలోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఆఫ్ ఇండియా ఆడిటో-రియంలో, 2024 మార్చి 23న, "క్యారెక్టరయిజేషన్ అండ్ కాన్సంట్రేషన్ అఫ్ రేర్ ఎర్త్ బీచ్ ప్లేసర్ మినరల్ ఫర్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్" అనే ఉత్తమ వ్యాసానికి గుర్తింపుగా ప్రొఫెసర్ డాక్టర్ రఘుపతి భీమారావుకు ఇన్స్టిట్యూషన్ అవార్డును బిజూ పట్నాయక్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అమియా కుమార్ రథ్ ప్రదానం చేశారు.



# కీర్తి కిరీటాలు

## ఉత్తమ సిఐఓ అవార్డును గెలుచుకున్న శ్రీ బాలాజీ ఆదివిష్ణు



శ్రీ బాలాజీ ఆదివిష్ణు రూపొందించిన మరియు పర్యవేక్షించిన హెరిటేజ్ వెట్ + ప్రాజెక్ట్ కోసం అగ్రి కేటగిరీ కింద ఉత్తమ సి.ఐ.ఓ (చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్) అవార్డును గెలుచుకున్న హైదరాబాద్‌కు చెందిన శ్రీ బాలాజీ ఆదివిష్ణుకు అభినందనలు. అతను దివంగత శ్రీమతి & శ్రీ ఆదివిష్ణు గార్ల చిన్న కుమారుడు.

29 మార్చి 2024న న్యూఢిల్లీలోని ఐ.హెచ్.సి.లో జరిగిన 97వ స్కోచ్ (SKOCH) సమ్మిట్‌లో హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌కు రెండు విభాగాల క్రింద ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించింది: "హెరిటేజ్ వెట్+" కోసం డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ప్లాటినం అవార్డు, మరియు సి.ఐ.ఓ ఆఫ్ ది ఇయర్ అగ్రి సెక్టార్ కోసం.

ప్రైవేట్ మరియు పబ్లిక్ సెక్టార్ నుండి 100 కంటే ఎక్కువ కంపెనీల నుండి 300 కంటే ఎక్కువ నామినేషన్లు స్వీకరించబడిన ఈ వార్షిక ఈవెంట్‌లో, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌కు ఇండియా ఇన్‌వాల్వ్డ్ ర్యాంకింగ్‌లో 9 మరియు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో 3వ రేటింగ్ ఇవ్వబడింది.

## శ్రీమతి పట్నాయక్ నేహా కు "ఉమెన్ ఐకాన్ అవార్డు 2024"







శ్రీమతి పట్నాయక్ నేహా భట్ ఉమెన్ వరల్డ్ రికార్డ్స్ అందించే "ఉమెన్ ఐకాన్ అవార్డు 2024" యొక్క గౌరవనీయ గ్రహీతల్లో ఒకరు. ఛత్తీస్ గఢ్ లోని రాయ్ పూర్ కు చెందిన నేహా భట్ శ్రీ నటరాజ్ నృత్యాలయంలో నృత్య గురువుగా నృత్య రంగంలో అసమానమైన అంకితభావాన్ని, ప్రతిభను ప్రదర్శించారు. భరతనాట్యం, కూచిపూడి రంగాలలో ఆమె చేసిన విశేష కృషి ఈ కళారూపాలలో ఆమె ప్రావీణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక వ్యక్తులకు స్ఫూర్తినిచ్చింది. నేహా భట్ తన కళ పట్ల అచంచలమైన నిబద్ధత, ఆమె అలుపెరగని కృషి సాధికారత యొక్క సారానికి నిదర్శనం మరియు ప్రతిచోటా మహిళలకు ప్రేరణగా నిలుస్తుంది. ఈ మంచి గుర్తింపు పొందిన నేహా భట్ కు మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము మరియు నృత్య ప్రపంచంలో ఆమె అసాధారణ విజయాలకు ఆమెను అభినందిస్తున్నాము.

## 'పారిజాతం' తొలి సంచికలో శ్రీమతి కీర్తి పట్నాయక్

విశాఖపట్నానికి చెందిన సామాజిక సేవా నాయకురాలు శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ నడుపుతున్న స్వచ్ఛంద సంస్థ శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కర్ చారిటబుల్ ట్రస్ట్ పై వ్యాసం, హైదరాబాద్ నుండి వెలువడే 'పారిజాతం' మొదటి సంచిక (మార్చి 2024) లో ప్రచురితమైంది.


SRIDEVI VIGNANA JYOTHI PARISHAKAR CHARITABLE TRUST
Register number 47/2010
DR.KUPPILI KEERTI PATNAIK
Sridevi Vignana Jyothi Parishkar Charitable Trust Founder

## ఆలయ మర్యాద అందుకున్న అవిలాల



శ్రీ కపిలేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ పిళ్ళారేశ్వర స్వామి ఆలయం, అవిలాల గ్రామం నందు శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారు, స్వామి వారికి వసంతాలు, ఊంజల్ సేవ జరిపించినందులకు ఆలయ కమిటీ సభ్యులచే ఆలయ మర్యాద అందుకున్న అవిలాల శ్రీధర్.

## వినియోగదారునిగా లక్ష్మణరావు విజయం



పురం బెలగాం రామానందనగర్ లో నివసిస్తున్నటువంటి డొంకాడ లక్ష్మణరావు అతని భార్య పేరున ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 2019 వ సంవత్సరం నుండి 1 ఒక సంవత్సరమునకు గాను 1 లక్ష 50 వేల రూపాయలు చొప్పున రెండు సంవత్సరములు కట్టిన తర్వాత అతని భార్య స్వర్గస్తులైనారు. అతనికి రావలసిన ఇన్సూరెన్స్ క్లెయిమ్ 13 లక్షల రూపాయలు కంపెనీ వారికి అడుగగా, వారు మీ పాలసీ లాప్స్ అయిపోయింది మీకు క్లెమ్ రాదు అని చెప్పగా, డొంకాడ లక్ష్మణరావు గారు వినియోగదారుల పరిరక్షణ న్యాయ సభ భారత్ (CRPFI), పార్వతీపురం మన్యం జిల్లా జనరల్ సెక్రెటరీ అయినటువంటి జామి శ్రీను గారిని సంప్రదించి తగు న్యాయం చేయమని వినియోగదారుల సంఘమునకు ఫిర్యాదు చేసినారు. ఈ కేసుని వినియోగదారుల కోర్టులో వేయగా తేదీ 24/02/24 న వినియోగదారునికి అనుకూలముగా కోర్టు వారు తీర్పు ఇచ్చినారు. అనంతరం 13 లక్షల రూపాయలుశ్రీ డొంకాడ లక్ష్మణరావు కి ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీవారు అందజేయడం జరిగింది.

## బ్యాక్ స్ట్రీట్ బ్రూవరీకి బెస్ట్ లైవ్ మ్యూజిక్ కాంస్య పతకం

బెంగళూరులో జరిగిన "బెస్ట్ ప్లేస్ విత్ లైవ్ మ్యూజిక్" ఓటింగ్ ప్రక్రియలో మా శిష్టకరణం అమ్మాయి మిస్ అంకిత అరవిందన్ కు చెందిన "బ్యాక్ స్ట్రీట్ బ్రూవరీ" కాంస్య కప్ గెలుచుకుంది. ఈమె చెన్నైకి చెందిన శ్రీమతి డబ్బిరు జయంతి అరవిందన్ మరియు శ్రీ అరవిందన్ ల రెండవ కుమార్తె.



## సంపాదకీయం

### శిష్టకరణాల్లో రాజకీయ చైతన్యం

సమస్త శిష్టకరణ జన బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

ముందుగా ఎల్లుండి వచ్చే స్వస్తి శ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సరానికి అఖిల శిష్టకరణబంధువులకు హార్దిక శుభాకాంక్షలు.

మార్చ్ - 24 నెల విశేషాలు అవలోకనము లో , శాసనసభ ఎన్నికల వేడి మన కులంలో కూడా కనిపించడం ఒక ఆహ్వానించ ిగ్గ పరిణామం కొన్ని గ్రూపులు పార్టీ ప్రకారం గా కూడా ఏర్పడ్డాయి. అందులో బయట వారే ికాకుండా మన వారు చేసిన రాజకీయ సేవలు రాజకీయ పార్టిసిపేషన్ కూడా ఫోటోలు తో పాటు గ్రూప్లలో పెడుతున్నారు దీనివల్ల అందరికీ తెలుసి మనవారు కూడా ఈ రాజకీయాల్లో పాల్గొని మన కుల ప్రాధాన్యత లోకవిదితము అవుతుందని అనుకుంటున్నాము. పోతే కొన్నిసార్లు అభిప్రాయం భేదాలు తప్పకుండా రావచ్చు అది కూడా ఆహ్వానించ ి ఆరోగ్యకరమైన వాదనలతోటి మంచి చెడు రాజకీయ విశ్లేషణ చేస్తే బాగుంటుంది.

మొత్తం శిష్ట కారణాలు ఒకే పార్టీకి గంపగుత్తుగా ఓట్ వేయటం లకే పార్టీ లో చేరడం అనేది సాధ్యం కాకపోవచ్చు ఎందుకంటే వివిధ పార్టీల్లో మనవారు ఉన్నారు, కాబట్టి వారి పార్టీ కి వాళ్ళు పని చేస్తారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వారు శిష్టకరణ సపోర్టర్స్ కు వారి పార్టీ ద్వారా సహాయ పడితే అది కులమునకు ఉపయోగకరమే కదా. తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో మం కులం నుండి RCPI తరపున, తాను నమ్మిన భావాజాలం తో ఒకరు నిలబడి పోటీ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఒకటి, రెండు స్థానాల్లో ఉహించినప్పటికీ అది ఆచరణ లో రాకపోవడమనేది ఆలోచించాల్సిన విషయం.

ఈ మధ్య ఒక ఆల్ ఇండియా వాట్సప్ గ్రూపులో శిస్టకరణముల తోటి మిగతా కరణాల ను కలుపుకొని పోవచ్చా ,లేదా అనే విషయం మీద వాడి వేడి చర్చ జరిగింది .కొంతమంది సభ్యులు కొన్నిసార్లు హద్దులు దాటి సందర్భాలు కూడా ఉన్నాయి. వాళ్లతో సంబంధాలు కలుపుకోవలా, లేదా అనేది వారి కుటుంబ స్వంత నిర్ణయం. మన రాజకీయ బలం కోసం సంఖ్యాబలం కోసం మన వాళ్ళు కలుపుకోవాలని కొంతమంది, లేదు...మన అవకాశం లు తగ్గుతాయని కొంతమంది ...సో అలాంటప్పుడు మనం ఏం చేయాలి అనేది అన్ని కరణం శాఖల తో కలసి సంఖ్యా బలం , పెంచుకోవా;లా వద్దో మన సంఘం పెద్దలు , అన్ని శిష్ట కరణ గ్రూపులు కలిసి కూర్చుని ఒక తీర్మానం చేసి ఆమోదం చేస్తే ఇలాంటి వాద ప్రతి వాదాలకు మనస్పర్ధలకు తావు ఉండదని.. ఐక్యత మరింత బలపడుతుందని ఆశిస్తున్నాము.

**'సర్వ శిష్టకరణ బంధుజన సుఖినోభవంతు'**

***- జన్నుమహంతి వెంకట చంద్రబాబు***

## ముఖాముఖీ

### నాయకత్వం అంటే చెప్పడం కాదు, చేసి చూపించడం

***M.A. (ఎకనామిక్స్), M.A. (తెలుగు), B.L. (బ్యాచిలర్ ఆఫ్ లా)... ఇది అడ్మిషన్లకు సంబంధించిన ప్రకటన కాదు. ఇవి మన శిష్టకరణం పొందిన డిగ్రీలు. శిష్టకరణం సంఘాలతో పాటు సమాజంలోనూ వివిధ పదవులను అలంకరించారు. ఎన్టీఆర్ యువతకు పిలుపునివ్వగానే టీడీపీ కార్యక్రమాల్లోకి దూకారు. అతడు చేసి చూపించే నాయకుడు. అతను తన తలుపు తట్టిన ఎవరికైనా వెంటనే సహాయం చేస్తారు. 'ప్రసాద్‌రావు మాస్టారు'గా పేరొందిన శిష్టకరణం గురించి మాట్లాడుకుంటున్నాం. ఆయనే నాగుమంత్రి సత్య వర ప్రసాదరావు గారు. మనం అతనితో మాట్లాడదాం.***

***మీ ఉద్యోగం వర్సెస్ ఉన్నత విద్య. దయచేసి దాని గురించి ఏదైనా చెప్పండి.***

నేను నా గ్రాడ్యుయేషన్‌ను శ్రీమతి AVN కళాశాల నుండి మరియు నా పోస్ట్ గ్రాడ్యుయేషన్లన్నీ ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేసాను. నా గ్రాడ్యుయేషన్ తర్వాత, నేను ఆంధ్రా యూనివర్సిటీలో ప్రెస్ & పబ్లికేషన్ విభాగంలో ఉద్యోగిగా నా ప్రయాణం ప్రారంభించాను. ఆంధ్రా యూనివర్సిటీలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్న మా పెదనాన్నగారు నాగుమంత్రి కృష్ణారావు నా కెరీర్‌ను నిర్మించడంలో సహకరించారు. ఉన్నత చదువులు చదవాలనే నా ఆసక్తిని నా ఉద్యోగం ఎప్పుడూ అధిగమించలేదు. పీజీ కోర్సులన్నీ ఆంధ్రా యూనివర్సిటీలోనే చేశాను. పదవీ విరమణ తర్వాత నన్ను నిమగ్నం చేసుకోవడానికి, నేను ఆంధ్ర విశ్వవిద్యాలయం యొక్క సాయంత్రం న్యాయ కళాశాల నుండి బి.ఎల్. చేసాను. నేను చెప్పినట్లు రిటైర్మెంట్ తర్వాత విశాఖపట్నం జిల్లా కోర్టులోనూ, రాష్ట్ర హైకోర్టులోనూ ప్రాక్టీస్ చేస్తూ లాయర్‌గా కొత్త ప్రయాణం ప్రారంభించాను. పార్టీలోనూ, సమాజంలోనూ ప్రజలు నన్ను "ప్రసాదరావు మాస్టారు" అని ముద్దుగా పిలుచుకుంటారు. ఆధ్యాత్మికత, తిరుగులేని నాయకత్వం, స్నేహశీలత, అందరితో సమానత్వం, సమస్యల పరిష్కారంలో గంభీరత, సరస్వతీ దేవి యొక్క సంపూర్ణ ఆశీస్సులు, దాతృత్వం నేను నిత్యం ఆచరిస్తున్న సమాజ ధర్మాలు.

***మీరు మన సంఘం మరియు సమాజానికి మీ సహకారాన్ని పంచుకోగలరా?***

స్వర్గీయ శ్రీ కంటిమహంతి రామచంద్ర పాఠక్ ప్రోత్సాహంతో అల్లిపురం శిష్టకరణ సంఘం వ్యవస్థాపక కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి శిష్టకరణాల ఐక్యత, అభివృద్ధికి కృషి చేశాను. విశాఖ నగర శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశాను. తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎదిగాను. నేను అఖిల భారత స్థాయిలో కూడా కీలక పాత్ర పోషించాను మరియు శిష్టకరణ సమాజానికి నా వంతుగా సేవ చేశాను.

నా సేవలకు గుర్తింపుగా, మా పార్టీ నాకు రెండుసార్లు కార్పొరేషన్ వార్డు మెంబర్‌ని ఇచ్చింది, కానీ నా ఉద్యోగం కారణంగా నేను దానిని తిరస్కరించాను. తర్వాత విశాఖపట్నం జగదాంబ సెంటర్‌కు సమీపంలో ఉన్న అతి పురాతనమైన శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి మొదటి ఛైర్మన్ పదవిని నాకు అందించారు. తర్వాత పూర్ణా మార్కెట్ దగ్గర ఉన్న శ్రీ దుర్గాలమ్మ టెంపుల్ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా కూడా పనిచేశాను. పైగా అప్పటి



ప్రభుత్వం నన్ను మైత్రి సంగం ప్రధాన కార్యదర్శిగా నియమించి నాయకులకు, పోలీసులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేశాను. సమాజానికి అద్భుతమైన సేవ అందించినందుకు నాకు సానుకూల స్పందన వచ్చింది. ప్రస్తుతం నేను విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడిగా ఉన్నాను.

| | |
|---|---|
| తండ్రి: | స్వర్గీయ నాగుమంత్రి కృష్ణారావు |
| తల్లి: | దివంగత రామయ్యమ్మ |
| భార్య: | శ్రీమతి నాగుమంత్రి ఝాన్సీరాణి |
| కుమారులు: | డా. సీతా రామ కృష్ణారావు |
| | శ్రీ రామచంద్రరావు |
| కుమార్తె: | శ్రీమతి పట్నాయికుని లక్ష్మీ కామేశ్వరి |
| స్వస్థలం: | విశాఖపట్నం |

***మీ విజయం వెనుక ఉన్న వ్యక్తులు. ఎవరు వాళ్ళు?***

నా భార్య ఝాన్సీ రాణి నాకు మద్దతునివ్వడమే కాకుండా నా అడుగుజాడల్లో కూడా నడుస్తుంది. టీడీపీలో మహిళా నాయకురాలిగా ఉన్న ఆమె విశాఖపట్నంలోని శ్రీ కనక మహాలక్ష్మి ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా పనిచేశారు. నా జీవితంలో కీలక పాత్రలు పోషించిన వ్యక్తులు మా బాబాయి శ్రీ ఎన్. కృష్ణారావు, నా గురువు శ్రీ కె. రామచంద్రరావు.

***మన సమాజ యువతకు ఏదైనా సందేశం ఉందా?***

జ్ఞానం శక్తి. కాబట్టి, యువత తమ విద్యార్హతలపై ఎక్కువ దృష్టి పెట్టాలని నేను సలహా ఇస్తున్నాను. విజయం స్వయంచాలకంగా అనుసరిస్తుంది. వినయపూర్వకమైన ప్రారంభంతో మీ వృత్తిని ప్రారంభించండి మరియు ఉన్నత స్థానాలకు చేరుకోండి. ప్రయాణంలో, సహాయం చేయడానికి మీ స్వంత సిద్ధాంతాన్ని మర్చిపోకండి.


***లేఖపై మీ వ్యాఖ్యలు?***

లేఖ అన్ని అంశాలలో అద్భుతమైనది. మన సంఘాల ప్రతి EC సమావేశం తప్పనిసరిగా లేఖలో లేవనెత్తిన సమస్యలను ఎజెండా అంశంగా ఉంచాలని కూడా నేను సలహా ఇస్తున్నాను'


***'ప్రసాద్‌రావు మాస్టారు', నిజమైన స్ఫూర్తితో నిస్వార్థపరుడు, సమాజం తనకు ఏమిచ్చిందో దాని కంటే సమాజానికి తాను ఏమి ఇచ్చానో తనను తాను ఎప్పుడూ అంచనా వేసుకుంటాడు. ఆయన బోధించడు. స్నేహంతో వ్యవహరిస్తాడు. లేఖ అతని అన్ని ప్రయత్నాలలో అతనికి శుభాకాంక్షలు.***

*- ముఖాముఖీ: సదాశివుని లక్ష్మణరావు*
*- సేకరణ: జన్నుమహంతి వెంకట చంద్రబాబు*
*- సంకలనం: మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక



## మన కరణాల బిడ్డ కీ.శే పి.వి నరసింహరావుగారికి భారతరత్న రావడం గర్వకారణం



శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు (లాల్) వేసిన క్యారికేచర్

మనవాడు, తెలుగు వాడు (బ్రాహ్మణ కరణం) అని సగర్వంగా చాటి చెప్పడానికి భారత రత్న పీవి జన్మ స్థలం వంగర వెళ్ళాలి వారి ఖ్యాతి ఏంటో అర్థమౌతుంది !!

ఇందలి సగం విషయాలు సేకరించి... క్రోడీకరించి....వ్రాసినది.

విశాలమైన భారతదేశాన్ని మన బిడ్డ శ్రీ పీవీ నరసింహారావు గారు ఐదేళ్లు పాలించారు. సుదీర్ఘమైన అరవై ఏళ్ల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా యాభై ఏళ్లు దేశానికి అంకితమయ్యారు. పీవీకి కులబలం లేదు, ఆర్థిక బలం లేదు, అంగబలం అంతకన్నా లేదు. కానీ మేధస్సు కొండంత ఉంది. విజ్ఞానఘని కి కేడర్ అవసరం లేదు. మెదడు పెట్టీ కాస్తా ఆలోచిస్తే రాజకీయాలు అంత ఇంతింత అయ్యాయి. ఐదడుగుల మనిషి, గట్టిగా గాలి వీస్తే అంత దూరం ఎగిరి పడే మనిషి, రాజకీయ సుడిగాడ్పులను, సునామీలకు ఎదురెళ్లి సవాల్ విసిరాడు! అంటే ఆయన గుండెబలం ఏపాటిదో తెలుసుకోండి. పార్లమెంట్ లో ఊపిరి ఆగిపోతుందా అనే మాటల తాకిడిని, మన మౌన ముని ఒక్క చిరునవ్వుతో అవతలి రాజకీయ ప్రత్యర్థిని బోల్తా కొట్టించి, ఇక తన వాగ్దాటి తో ఇదేనా మీరు అడిగిన ప్రశ్న?, అని ఎదుటి వాన్ని డిఫెన్స్ లో పడేసే కరణం బుర్ర ముందు కాకలు తీరిన రాజకీయ పండితులు కూడా జీ హుజూర్ అనే వారు! ఎదుటి వ్యక్తిని ఆయాసం వచ్చేలా మాట్లాడించి, వాళ్ళు గుక్క తిప్పకుండా కంటి చూపుతో సీటు పై కూర్చుండ బెట్టి "ఖ్యా కమాల్ ఆయే" అనే వాళ్ళు చూస్తుండగానే వడివడి గా పార్లమెంట్ లాబీలో బోసినవ్వు తో, ప్రతిపక్ష నేత వాజపేయి గారితో నడుస్తుంటే ప్రతిపక్షాలు, ఈయన స్వపక్షమా - విపక్షమా? నోరెళ్ళ బెట్టి చూసేవారు! రాజకీయాల్లో కక్షలు, కార్పణ్యాలు ఉండకూడదని నీతి వాక్యం పీవీ నుంచి నేర్చు కోవాలి!

ఆయనకు వేయి పడగల చూపు ఉంది. విశ్వనాథ సత్యనారాయణ గారు రాసిన ఆ నవలను మాజీ భారత ప్రధాని పి.వి.నరసింహారావు "సహస్రఫణ్" గా హిందీ లోకి 1968 కాలంలో అనువదించాడు! ఆ అనువాదానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది!! విశ్వనాథ గారు గ్రాంథిక భాష లో వేయి పడగలు నవల రాశారు, ఒక పెద్దాయన ఆ నవలకు ముందు మాట రాశాడు.

ఇక భారత రత్న అందుకున్న ఘన చరిత్ర ఎందరికో ఉండొచ్చు కానీ, పీవీ కి దక్కడం గర్వ కారణం. కరణం బిడ్డ (బ్రాహ్మణ)కు దక్కిన గౌరవం అనే కన్నా బహుజనుల ఆశాదీపం, భూసంస్కరణల తీసుకు వచ్చి పేదల ఇళ్ళ లో వెలుగు నింపిన సంస్కర్త అని కూడా !

- హరిబాబు బలివాడ

భరతజాతి ముద్దుబిడ్డ, కరణం కుల గారాలబిడ్డ, పాములపర్తి వంశోద్ధారకుడు, కీర్తిశేషులు శ్రీశ్రీశ్రీ పి,వి నరసింహారావు గారికి "భారతరత్న" రావడం, కులానికి, వంశీకులుకు, గోత్రీకులకే కాక యావత్ప్రపంచం గర్వించ తగిన విషయం.

వారి 3 వంతుల జీవితం ప్రజలకోసం దేశంకోసం పాటుపడ్డప్పటికీ, నిగర్విగా, మౌన మునిగా, బహుభాషావేత్తగా, ఆపద కాలంలో అపరచాణుక్యునిగా భారత దేశాన్ని, భరత జాతిని వారి మోధో సంపత్తితో అగ్ర రాజ్యాల సరసన నిలబెట్టిన మేరునగధీరుడు.

ఎపుడో రావల్సిన "భారతరత్న" మన తెలంగాణ ముద్దు బిడ్డకు, అదే "వంగర" గారాల పట్టికి రావడం "ఆలస్యంగానైనా అమృతం లాంటి వార్త " మనకు.

కానీ వారిసేవకు, సేవా తత్పరతకు దిగదుడుపే అయినప్పటికీ, మన ప్రభుత్వం శ్రీ పి.వి. గారికి శ్రద్ధతో, భక్తితో సమర్పించే గౌరవ "కుసుమం". ఆ సుమం వాసన పీల్చుకునే అదృష్టం కలగటం మన మహద్భాగ్యంగా స్వీకరిద్దాం.

ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను, తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సంఘం తరుపున వంగర గ్రామం లో పి వి గారి ఇంటి ని దర్శించడం జరిగింది.

*- సదాశివుని శ్రీనివాస్ పట్నాయక్*

*సినీ నటులు, రచయిత, దర్శకులు, సామాజిక శాస్త్రవేత్త మరియు తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సభ్యులు*





ఎడమ: పీవీ గారి సోదరుడు శ్రీ మనోహర్ రావు తో లంచ్
కుడి: పీవీ గారి చిన్న కుమారుడు శ్రీ పివి ప్రభాకర్, కుమార్తె MLC శ్రీ వాణి తో

## శిష్టకరణాలు పూర్వపు ప్రాభవం పై వ్యాస రచన పోటీ

*శిష్టకరణాలు మాత్రమే పాల్గొనాల్సిన వ్యాసరచన పోటీకి మీ వ్యాసంపంపారా? లేకపోతే 16-04-2024 తేదీలోగా పంపించండి. మీ వ్యాసం తెలుగులోగానీ, ఇంగ్లీషులోగానీ పంపించవచ్చును. తెలుగు/ఇంగ్లీషులో టైపు చేసి పంపండి. టైపు రానియెడల తెల్ల కాగితంపై కుదురైన చేతివ్రాతతో రాసి దానిని క్లియర్ గా ఫోటో తీసి వాటిని కూడా పంపించవచ్చును. ఈ పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరి వ్యాసమూ పి.డి.యఫ్ బుక్ లో వేయడం జరుగుతుంది. ప్రతివ్యాసమూ మాకు ముఖ్యమైనదే. కాబట్టి తప్పక మీ వ్యాసాన్ని రాసి మా ఈమెయిల్ laxmanjula@yahoo.com నకు పంపండి. ఆ ప్రకటన వివరాలు మరలా దిగువతెలపడం జరిగినది.*

*గడువుతేదీ పొడిగించడం జరగదు.*

=========

**వ్యాసరచన పోటీ 2024**

శిష్టకరణాలు పూర్వపు ప్రాభవాన్ని కోల్పోవడానికి నిజమైన కారణాలు ఏమిటి? పునరుద్ధరణకు చేపట్టవలసిన చర్యలు ఏమిటి? మీ ఆలోచనలు వ్యాసంగా వ్రాసిపంపండి. బహుమతి గెలవండి.

మన శిష్టకరణాలలో మన ముత్తాతలు పెద్దపెద్ద పదవులు నిర్వహించి పేరుగాంచారు. 17 వ శతాబ్దంలో గజపతి రాజుల వద్ద వివిధ సంస్థానాలలో సుమారు 18 మంది శిష్టకరణాలు మంత్రిపదవులు నిర్వహించిన విషయం తెలిసినదే. అలాగే తదుపరి కాలంలో కూడా గొప్ప పదవులు చేపట్టినట్టు భోగట్టా. అయితే ఆ తరవాత రానురాను ఆ ప్రాభవమంతా పోయి కడుపేదరికంలోకి నెట్టివేయబడ్డాం. ఇది స్వయంకృతాపరాధంకావచ్చు. లేదా వేరే కారణాలేమన్నా ఉండచ్చును. మనశిష్టకరణ చరిత్రకారులకు, ఆసక్తిగల సభ్యులందరకూ తెలుస్తుంది. ఈ విషయంగా మీరు చక్కని వ్యాసం రాసిపంపండి.

కీ.శే సదాశివుని (డబ్బీరు) భానుమతి మరియు కీ.శే సదాశివుని కోటేశ్వరరావు స్మారక బహుమతులు అందజేయబడతాయి.

నియమ నిబంధనలు:

1) వ్యాసం టాపిక్ – శిష్టకరణాల పూర్వకాలపు ప్రాభవం కోల్పోవడానికి కారణాలు? దానిని పునరుద్ధరించడానికి చేపట్టవలసిన చర్యలు?

వ్యాసంలో వరుస సంఖ్య వేస్తూ కారణాలను తెలపాలి. అలాగే పునరుద్ధరణకు చర్యలు/సూచనలు/ సలహాలు వరుస సంఖ్య వేస్తూ తెలపాలి.

2) శిష్టకరణాలవారు మాత్రమే పాల్గొనాలి. దేశవిదేశాలలోని ఏప్రాంతంవారయినా సరే, అలాగే ఏ వయసువారయినా సరే పాల్గొనవచ్చును. తెలుగులో గానీ ఇంగ్లీషులో గానీ రాసి పంపవచ్చును.

3) ఈ వ్యాసరచన పోటీకి బహుమతులు రూ1116/- (మొదటి బహుమతి), రూ 516/- (రెండవబహుమతి), రూ. 216/- చొ.న మూడు (మూడవ బహుమతులు)... మొత్తం ఐదు నగదు బహుమతులుంటాయి.

4) వ్యాసం లో మీపేరు, వయసు, ఊరు మరియు మొబైల్ ఫోన్ నెంబరు రాయాలి.

5) తెలుగులో గాని ఇంగ్లీషులో గాని టైపు చేసిన మీ వ్యాసం ఈమెయిల్ లో laxmanjula@yahoo.com నకు పంపించగలరు. మీ స్వంత రచన అని హామీపత్రం కూడా పంపించండి.

6) వ్యాసం నిడివి ఇంత ఉండాలి అనే నియమంలేదు. మీ వ్యాసాలు వాట్సాప్ లోగాని, ఫేస్ బుక్ లో గానీ, ఇతర ఏ మీడియాలోగానీ పెట్టకూడదు.

7) మీ వ్యాసాలు పంపవలసిన గడువు తేదీ: 16-04-2024.

8) సందేహాలకు 9247783307 కు వాట్సాప్ లో సంప్రదించగలరు.

*- సదాశివుని లక్ష్మణరావు*

# బహిరంగ వేదిక

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం – శిష్టకరణ రచనలు

### సృష్టిలో ఒక గొప్ప సృష్టి మహిళ.

ఆమె ఒక అద్భుతం, ఆమె ఒక అనురాగదేవత. మానవ జీవితంకి ఇతి వృత్తం స్త్రీ. మన పురాణ కథలకు, మానవ గమనానికి వ్యక్తి పరంగా, ప్రవర్తన పరంగా ఒక తత్వవేత్త స్త్రీ. మానవ గమ్యం స్త్రీ. ఈ విశ్వంలో అత్యంత అద్భుతమైన శిల్పం స్త్రీ. జీవన చీకటిలో కాంతి స్త్రీ. ప్రేమకు మారు పేరు స్త్రీ. కరుణా మూర్తి స్త్రీ.

అలాంటి స్త్రీకి ఎన్నో వేదనలు, శోదనలు. పురుషుడు వలె తాను పుడుతుంది కాని ఆమె మీద వివక్షత, లైంగిక వేధింపుల, వరకట్న వేధింపుల మధ్య మొగ్గ గానే మట్టిలో కలిసిపోతున్నారు చాల మంది స్త్రీలు. పోలీసుల రికార్డులు భారతదేశంలో అధిక నేర సంఘటనలు మహిళల మీద జరుపుతున్నట్లుగా చూపుతున్నాయి. జాతీయ నేర నమోదు బ్యూరో జనాభా వృద్ధి శాతం కంటే మహిళల మీద జరుగుతున్న నేరాలు అధికమని తెలుపుతుంది. మహిళల కేసుల్లో చాల వరకు పని ప్రదేశాల్లో వేధింపులకు సంబంధించినవే. స్త్రీని స్నేహితురాలుగా చూస్తే పురుషుడు ఇలాంటి వేధింపులకు ఆమె గురి కాదు. 1987 లో the indecent representation of women law అమలైంది. అంటే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అసభ్యకరమైన రచనలు, పోస్టర్లు, వ్యాఖ్యలు, బొమ్మలు తదితర ప్రచురణలు నిషేదించడానికి. ఎన్ని laws ఉన్నా మహిళ గొప్పతనాన్ని ఎవరు చెప్పలేరు. ఆమెను పుట్టించిన బ్రహ్మకి కూడ ఆమె అర్థం కాదు.

అమ్మ గా, భార్యగా, సోదరిగా, స్నేహితురాలుగా, అడుగడుగున తోడై నిలిచింది.

నీ స్నేహితురాలికి, నీ భార్యకు, నీ అమ్మకు, నీ సోదరికి, నిన్నే ప్రాణమని కంటనిండా వత్తులు వేసుకుని కళ్లనే జ్యోతులు చేసి నీకై ఎదురు చూస్తున్న నీ బంధానికి నీవు ఇస్తున్న భరోసా ఎంత? ప్రతి స్త్రీ తన భర్తను, తను చుట్టు వున్న కంచుకోటగా భావిస్తాది. తనకి కష్టం రాగానే నా భర్త వున్నాడులే చూసుకుంటారు అనుకుంటాది. తనకి సంతోషం రాగానే తన భర్తకు చెప్పి ఆనందపడాలని చూస్తాది. స్త్రీకి పురుషుడు, దేశానికి సరిహద్దులాంటివాడు, స్త్రీకి పురుషుడు ఒక ధైర్యం, స్త్రీకి పురుషుడు ఒక బాధ్యత. కాని ఆనాది రాముడు కాలం నుండి ఈనాటికి చాల మంది పురుషులు స్త్రీలను అడవిపాలు చేస్తునే వున్నారు. మరికొందరు కలియుగ రావణాసురులు, కట్నం పేరిట, ప్రేమ పేరిట, కోరిక పేరిట, ఆమెను తగులబెట్టైస్తున్నారు. అరె నీవు తగులబెడుతుంది ఎవరిని? ఈ సృష్టి మాతను ఈ విషయం చాల మంది పురుషులు తెలుసుకోవలసిన విషయం. నిశ్సహాయ స్థితిలో ఉన్న స్త్రీకి పురుషుడు చేయి అందించి మందుకి నడిపించి ఆదర్శంగా నిలవాలే కాని చేయి పట్టుకుని లాగి రాక్షసుడు కాకూడదు. ఈ సృష్టి బాగుండాలంటే స్త్రీ పురుషుల మధ్య చక్కటి అప్యాయత, అనురాగం, స్నేహ భావం ఏర్పడాలి.

*రచన: కీర్తిపట్నాయక్*

### బహుభుజి స్త్రీ

స్త్రీ అంటే ప్రకృతి... ప్రకృతి అంటే చల్లనిదీ... ఆహ్లాదకరమైనది.

అందులో మొదటి స్థానం అమ్మ. అమ్మ ప్రేమ సృష్టిలో కనిపెట్టలేనిది, వెల కట్టలేనిదీ, అమృతము కంటే తీయనైనదీ, జాబిలి కంటే చల్లనిదీ, వెన్నకంటే మెత్తనిదీ, మనసును గెలవ గలిగినదీ అమ్మ ప్రేమ ఒక్కటే. అమ్మ చేతి స్పర్శ ఓదార్పు, అమ్మ కోపంలో ప్రేమ, అమ్మమీద గౌరవం.

మరో ముఖ్యమైన స్త్రీ... భార్య. ఆకాశాన సూర్యుడు లేకపోతే జగతికి వెలుగుండదు, ఇంట్లో భార్య లేకపోతే ఆ ఇంటికి వెలుగుండదు. భర్త వంశానికి మూలకర్త భార్య. ఇంటి గౌరవాన్ని నిలబెట్టేది, అత్త మామలను, ఆడపడుచులను చూసుకుంటూ పిల్లల ఆలనా పాలనా చూసుకొనేది భార్య. భర్త గౌరవాన్ని కాపాడుతూ, జీవితాంతం భర్త సేవలు చేస్తూ జీవితంలో పువ్వులు పూచేలా చేసిన జీతం లేని పని మనిషి... జీవితాన్ని పంచే మన మనిషి... భార్య. ఆమెకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేం. ఆమెను మనసు కష్ట పెట్టకుండా, సంతోషంగా ఉండేలా చూసుకోవడం తప్ప. అదే ఆమెకు మనమిచ్చే విలువైన ఆభరణం. అందుకే అన్నారు "ఇంటికి దీపం ఇల్లాలు" అని.

స్త్రీ ఒక సోదరిగా అన్నదమ్ముల శ్రేయస్సును కోరుతూ, అత్తవారింట్లో కూడా సోదరుల ఆదరాభిమానాల గురించి ముచ్చటిస్తూ మురిసిపోతుంది స్త్రీ.

ఒక బిడ్డగా ఎక్కడ ఉన్నా తల్లి తండ్రులబాగోగుల గురించి ఆలోచిస్తూ, వారి ప్రేమను గురించి తలచుకుంటూ తన బిడ్డలకు కూడా తల్లి తండ్రుల గురించి గొప్పగా చెప్పుకుంటుంది.

అమ్మగా ఆప్యాయత, సోదరిగా అనురాగం, భార్యగా బాధ్యతలు, బిడ్డగా ప్రేమాభిమానాలు పంచుతూ బహుపాత్రాభినయం తో అందరినీ ఆకట్టుకొని ఒర్పు గల మహాసాధ్విగా పేరొందిన స్త్రీమూర్తి కి వందనం... అభివందనం. మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.... సర్వే జనా సుఖినోభవంతు. శుభోదయం.

*డా.డబ్బీరు.శ్రీకాంత్ (సహజ కవి)*




### తెలుగు వెలుగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ఆకాశంలో సగం..

అవనిలో సగం..

అన్నింటా అర్థభాగమై..

సృష్టిని నడిపిస్తున్న

అతివలకు, ముఖ్యంగా

తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక లోని మన శిష్టకరణం ఆడపడుచులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

మీ..

*డాక్టర్ మూర్తి నారాయణ రావు*

## బతుకుల్లో దర్జా లేని దర్జీల జీవితాలు

(28-2-24 అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం సంధర్భంగా రాసిన వ్యాసం.)

తమ జీవితాల్లో దర్జా లేకపోయినా యావత్ మానవాళి దర్జాకోసం నిరంతరం పాటుపడే అసంఘటిత కార్మిక వర్గం దర్జీసోదరులు. ప్రతీ ఆవాసప్రాంతంలో నివాసులైన కుట్టు మిషన్ తో మనకి అందాన్నద్దే వస్త్ర కళాకారులు వాళ్ళు. గణాంకాలు ప్రకారం ప్రపంచంలో ప్రతీ రెండు వందలమంది జనాభాకి ఒక టైలర్ ఉన్నాడు. నిరంతర కష్ట నష్టాల ఒడిదుడుకులు ఎదుర్కొంటూ బ్రతుకుల్లో చిరుగులు కుట్టుకుంటున్న టైలర్స్ లో ఖరీదైన జీవితాలు గడుపుతున్నవాళ్ళు వేళ్ళమీద లెక్కించే సంఖ్యలో మాత్రమే ఉన్నారు. ఇవేళ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది దర్జీలు జరుపుకునే పండుగ, అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం. ఇలియాస్ హోవే కనిపెట్టిన కుట్టుమిషన్ తొలిసారి ప్రదర్శించిన రోజును టైలర్స్ డే జరుపుకోవడం సంప్రదాయం. ప్రపంచంలో ఏమూలనున్నా పెట్టుబడిదారుల మనస్తత్వం ఒకేలా ఉంటుంది. హోవే పడ్డ కష్టాలే ఇందుకు ఉదాహరణ. అక్కడున్న బడా పారిశ్రామిక సంస్థలు హోవే కుట్టు మిషన్ తో వ్యాపారం చేసుకున్నాయి తప్ప దశాబ్దాకాలం వరకూ కుట్టు మిషన్ పితామహుడు హోవే అనే విషయం ప్రపంచానికి తెలియనివ్వలేదు. చివరకు ఆయన న్యాయ పోరాటం చేసి తన పేటెంట్లను కాపాడు కున్నాడు హోవే.

*- పేరూరి సత్యనారాయణ,హైదరాబాద్,*
*టాలీవుడ్ సినీ కాస్ట్యూమ్ డిజైనర్*

# ఆలంబన క్షేత్రం

## డి.వి.ఎస్ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్వర్యంలో ప్రసాద వితరణ





మహ శివరాత్రి సందర్భంగా రాజమహేంద్రవరం శ్రీఉమా మార్కండేయ స్వామి వారి గుడి వద్ద భక్తులకు డి.వి.ఎస్ ఫ్రెండ్స్ సర్కిల్అధ్వర్యంలో ఉదయం 7.30.నుండి మధ్యాహ్నం 1.30. వరకుప్రసాదం వితరణ జరిగింది. ఉదయం పిల్లలకు పాలు బిస్కెట్స్ తో ప్రారంబించి, 50 కేజిలు ఫ్రైడ్ రైస్, 25 కేజిలు కేసరి స్వీట్. 30 కేజిలు లడ్డు స్వీట్స్, 40 కేజీలు పులిహోర, 100 లీటర్ల బటర్ మిల్క్, 40 లీటర్ల పాలు, బిస్కెట్స్, 3 కేసులు వాటర్ పేకెట్స్ పంచి పెట్టడం జరిగింది. ముందుగా బీజేపీ ఆర్.ఎస్.ఎస్ సీనియర్ నాయకులు, తెలుగు రాష్ట్రాల వడ్డీ కులస్తుల పరిరక్షణ సమితి అధినేత శ్రీ పేరూరి సత్యనారాయణ ప్రారంభించగా నగర బిజెపి సీనియర్ నాయకు, ప్రముఖ గోల్డ్ వ్యాపారికుర్మా దాస్ ప్రభాకర్, సిటీ టీడీపీ నాయకులు ఆదిరెడ్డి వాసు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి 33 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు, 58 వ సారి రక్తదానం చేసిన శ్రీ త్యాడ ప్రసాద్



మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న "మదర్ తెరిసా కిడ్స్ స్కూల్" లో విజయనగరం "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ" వారి సౌజన్యంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలో ఉన్న బ్లడ్ బ్యాంకుల్లో, వేసవికాలం అవడం వల్ల బ్లడ్ నిల్వలు తగ్గిపోవడంతో, మదర్ తెరిసా సేవా సంఘం స్పందించి, స్వచ్ఛంద రక్తదాన శిబిరం, సేవా సంఘం అధ్యక్షులు & కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం కి మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ తల్లిదండ్రులు, మరియు సేవా సంఘం సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు విశేష స్పందన లభించింది.

ఈ రక్తదాన శిబిరంలో మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ 58వ సారి రక్తం దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ కె.ఆర్.డి ప్రసాద్ గారు హాజరయి, శిబిరం ఏర్పాటు చేసినందుకు, ధన్యవాదాలు తెలియజేస్తూ, మరియు 58వ సారి రక్తం దానం దానం చేసినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, కె.ఆర్.డి ప్రసాద్ గారిని సేవా సంఘం మెమొంటోతో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మదర్ తెరిసా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం గారు, సంఘ సభ్యులు నూతన్ మేడం, శ్రావణి, ఝాన్సీ, అరుణ, రెడ్ క్రాస్ పి.ఆర్.ఓ ఎమ్. రాము తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణ సేవా సమితి, రాజమండ్రి వారి ప్రసాద వితరణ




శిష్టకరణ సేవా సమితి, రాజమండ్రి యూనిట్ వారు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సేవా సమితి అధ్యక్షులు శ్రీ ఎస్వీఎస్ శ్రీనివాసరావు, సెక్రటరీ శ్రీ విజయ దివాకర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ బాలునికి మదర్ తెరిసా సేవా సంఘం ఆర్థిక సహాయం



అయ్యన్నపేట గ్రామంలో నివాసం ఉంటున్న ఎం. చైతన్య s/o మహేష్, అనే నాలుగు సంవత్సరాల బాలుడుకు బ్లడ్ క్యాన్సర్ వచ్చి ఆ కుటుంబం అబ్బాయి చికిత్స కోసం లక్షల ఖర్చు పెట్టి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ, మానసికంగా ఎంతో కృంగిపోతున్న సమయంలో, ఆ కుటుంబానికి మనోధైర్యం ఇచ్చి, ఆర్థిక భరోసా కూడా కల్పిస్తానని "మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్" అధ్యక్షులు అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ తెలియజేశారు. విశాఖపట్నంలో ఒమేగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆ బాబుని పరామర్శించి, బాబు యొక్క ఆరోగ్య పరిస్థితి అతని తండ్రి ద్వారా కనుక్కోవడం జరిగినది.

అందులో భాగంగా మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్, గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం గారు మరియు రెడ్ క్రాస్ చైర్మన్ కె.ఆర్.డి ప్రసాద్ గారు మరియు సంఘ సభ్యులు నూతన్, ఝాన్సీ, శ్రావణి, సుజాత సమక్షంలో, చైతన్య యొక్క తండ్రికి వివిధ వర్గాలు నుంచి అనగా, ప్రసాద్ పట్నాయక్ యొక్క స్నేహితులు, ఎల్ఐసి కష్టమర్లు, శ్రేయోభిలాషులు, సంఘ సభ్యులు నుంచి కలెక్ట్ చేసిన అమౌంట్ చికిత్స నిమిత్తం రు.35,500/- అందించడం జరిగింది.

# ఆలంబన క్షేత్రం

## డా. కనకరాజు అరికతోట విరాళాలు – మార్చి 2024

1) 2-3-2024 నాడు శ్రీకాకుళం పట్టణ శిష్టకరణ సంఘం నాయకులు శ్రీ ఆర్ వి యన్ శర్మగారు, శ్రీ జి వినోద్ గారు మరియు శ్రీ అనంతపట్నాయకుని విజయనారాయణరావు (గోకుల్ విజయ్ ) గారి



సమక్షంలో రూ. 50000/- విలువైన 50 స్టీలు కుర్చీలను విరాళంగా అందజేశారు మన శిష్టకరణ వితరణశీలి శ్రీ డా. అరికతోట కనకరాజుగారు. ఇదివరలో భవన నిర్మాణ నిమిత్తం రూ. 50000/- విరాళంగా యిచ్చిఉన్నారు. ఈ భవనం 3-3-2024 ఆదివారంనాడు ప్రారంభోత్సవం చేయడం జరిగినది. ఎన్నో సేవాకార్యక్రమాలు నిరంతరం చేస్తున్న డా. కనకరాజు మరియు డా. ఉమా దంపతులకు అభినందనలు తెలియజేద్దాం.

2) శ్రీకాకుళం పట్టణంలోని హయతి నగరంలో జ్యోతిరావు పూలే బి.సీ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు శ్రీ డాక్టర్ కనకరాజు అరికతోట గారు.



3) ప్రొఫెసర్ అరికతోట కనకరాజు, ఉమ దంపతులు శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్యకు రూ. 5000/ విరాళం అందజేశారు. ఈమేరకు నగదును సమాఖ్య అధ్యక్షుడు చిట్టి వెంకటరావుకు



అందించారు. ప్రతి నెలా ఒకటో శనివారం నిర్వహించే కార్యక్రమాలకు ఖర్చుతో పాటు, 40 మంది వృద్ధ కళాకారులకు పింఛన్లు అందజేయడానికి, జనవరి 24 నుంచి డిసెంబర్ 24 వరకు వార్షిక చందా రూపేణా, ప్రతిభావంతులైన కళాకారులను ప్రోత్సహించేందుకు సంస్థ ప్రతి నెలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## ఇది మీ కరణం బిడ్డ అభ్యర్థన!



అందరికీ నమస్తే ..


ఇది మీ కరణం బిడ్డ అభ్యర్థన!

నా పేరు సదాశివుని శ్రీను (శ్రీవత్స గోత్రం). మా అన్నయ్య పేరు సదాశివుని సుధాకర్. తన చిన్న కొడుకు గత మూడు నెలలుగా క్యాన్సర్ తో పోరాడుతూ కోల్ కతా లోని టాటా మెడికల్ సెంటర్ ICU లో ట్రీట్మెంట్లో ఉన్నాడు. ఆ బిడ్డ తల్లిదండ్రులు (మా అన్న-వదినలు) ఇప్పటివరకు 25 లక్షలు ఖర్చు చేశారు. తన ట్రీట్మెంట్ కి గాని, పరీక్షలకు గాని, రక్తం ఎక్కించడానికి గాని గత మూడు నెలలుగా మాలో మేమే మదనపడుతూ ఉన్నాము. తదుపరి FY లోనికి ప్రవేశించడానికి, ఇతరత్రా ట్రీట్మెంట్లకు 10 నుండి 12 లక్షలు అవసరం ఉంది. వారికి అన్ని ఆర్థిక వనరులు మద్దతు తలుపులు మూసి వేయబడ్డాయి. ఆ బిడ్డ ప్రాణాలు కాపాడటానికి తగు చికిత్సకు ఎవరైనా సహకరించవలసిందిగా ఆ బిడ్డ తరుపున చిన్నాన్నగా అభ్యర్థిస్తున్నాను.

వివరాలకు మీరు కాల్ చేయవలసిన నెంబరు: 8885364301 (వాట్సాప్ కూడా).

సవినయంగా,

- సదాశివుని శ్రీను (క్యాన్సర్ తో పోరాడుతున్న బిడ్డ బాబాయ్)
- సదాశివుని సుధాకర్ (క్యాన్సర్ తో పోరాడుతున్న బిడ్డ తండ్రి)




Mr. Sadashivuni Sudhakar's elder son Neeraj Kumar's PhonePe number: 9330046436

## శిష్టకరణం లిఫ్టింగ్ హాండ్స్ 10వ ఈవెంట్ జయప్రదం



విజయనగరంలో, కొత్తపేట మటం వీధిలో నివాసం ఉంటున్న మన బంధువు శ్రీ వాండ్రంగి గోపాలకృష్ణ కుమారుడు అయిన శ్రీ వాండ్రంగి బాలకృష్ణ కి లివర్ లు పూర్తిగా పాడవడంతో, అనారోగ్యం పాలై మంచాన పడ్డాడు. ఇతను వెలుగు డిపార్ట్మెంట్లో పనిచేసేవాడు. అనారోగ్యం పాలవడం వల్ల వీరి కుటుంబం హాస్పటల్ ఖర్చుల వల్ల, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇతను తండ్రి శ్రీ గోపాలకృష్ణ నెల్లిమర్ల జూట్ మిల్లులో పనిచేసి రిటైర్ అయ్యి, కేవలం 2000/- పెన్షన్ తో బ్రతుకుతున్నారు.

అందువలన ఇతను "శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్స్" గ్రూప్ అడ్మిన్స్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ & సంజుక్త పట్నాయక్ గారిని సంప్రదించగా, ఆర్థికంగా సహకరించడానికి అంగీకరించి, లిఫ్టింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యుల తరపునుంచి అమౌంట్ కలెక్ట్ చేసి, గ్రూప్ అడ్మిన్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ గారు మరియు సభ్యులైన బగ్గాం జోగారావు గారు, జివిఆర్ మూర్తి గారు, కరకవలస గోవిందరావు గారి సమక్షంలో, 35 మంది గ్రూప్ సభ్యుల నుంచి కలెక్ట్ చేసిన రూ. 25,500/- అమౌంట్ ను, కొత్తపేటలో ఉన్న వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం అవడానికి, ఆర్థికంగా సహకరించిన గ్రూపు సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమం



విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం లో పోలిపల్లి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు మధురావాడ ఏరియా లబ్దిదారులకు, ప్రధాన మంత్రి ఉజ్వల ఉచితగ్యాస్ కనెక్షన్లు బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు శ్రీ పి.వి.వి. ప్రసాదరావు ఆధ్వర్యంలో, వైఎస్సార్ సీపీ పార్టీ మహిళ విభాగం జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీమతి డబ్బీరు ప్రశాంతి, ఆంధ్ర ప్రదేశ్ శిష్ట కరణం సంఘం అసోసిటే ప్రెసిడెంట్ శ్రీ లయన్ డొంకాడ అనిల్ కుమార్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. లబ్దిదారులను ఉద్దేశించి శ్రీమతి డబ్బీరు ప్రశాంతి మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు భీమిలి నియోజకవర్గం లో అన్ని మండలాల్లో, అన్ని వార్డ్ ల్లో అత్యధికంగా పంపిణీ చేయడం చాలా శుభ పరిణామం అని అన్నారు. శ్రీ డొంకాడ అనీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ తీసుకున్న లబ్దిదారులకు, ప్రతి నెల గ్యాస్ సిలిండర్ తీసుకున్నపుడు, వారి బ్యాంక్ అకౌంట్లో రు. 300/- జమవుతుందని, అందరికీ గ్యాస్ సిలిండర్ రు. 600/- వస్తుందని, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు సుబ్బరాజు, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# ఆలంబన క్షేత్రం

## లయన్స్ క్లబ్ సంఘ సేవ కార్యక్రమాలలో శ్రీ సత్యారావు

24-3-2024 నాడు విశాఖపట్నం గాజువాకలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన వివిధ కార్యక్రమాలలో ఇతర లయన్స్ సభ్యులతో పాటు పాల్గొని, ముఖ్య పాత్ర వహించిన మన శిష్టకరణ ప్రముఖనాయకులు, గాజువాక లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీ బలివాడ సత్యారావుగారు. అమరావతినగర్ పార్కులో మొక్కలునాటడం, పేదలకు కుట్టుమెషీన్లపంపిణీ, డిజైర్ సొసైటీలో పిల్లలకు పండ్లు, ట్రూత్ ఛారిటబుల్ ట్రస్టులో అనాథలకు అన్నదానం మొదలయిన కార్యక్రమాలు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్టు గవర్నర్ శ్రీ ఏ గోపాలరావు ముఖ్యఅతిథిగా హాజరయి నిర్వహించారు. Trust.



## అనాథ విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ



శ్రీకాకుళం కలెక్టర్ ఆఫీస్ దరిలోని శాంత అనురాగ నిలయంలో ది న్యూ ఫ్రెండ్స్ ఆఫ్ ది ఇయర్ వాలంటరీ ఆర్గనైజేషన్ 26వ వార్షికోత్సవం సందర్భంగా అనాథ విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత ఎగ్జామినేషన్ కిట్స్‌ను పంపిణీ |చేశారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలుకూడా సమాజ సేవకుల కృషి చేయాలని, యువత అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఆదిత్య వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అన్నిటికన్నా విద్య గొప్పదని, పిల్లలు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. డాక్టర్ బగ్గం వినీల పట్నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం ఇది.

## శిష్టకరణ లిఫ్టింగ్ హాండ్స్ – 11వ కార్యక్రమము

శ్రీ సదాశివుని సుధాకర్ గారు కోల్‌కతాలో ఉద్యోగం చేస్తున్నారు. అతని కుమారుడు వరుణ్‌తేజ్ 9 సంవత్సరాల వయస్సులో క్యాన్సర్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో ఐసియులో చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడుతున్నాడు. మేము సేకరించిన సమాచారం ప్రకారం శ్రీ సుధాకర్ గారు ఇప్పటివరకు రూ. 25 లక్షలు ఖర్చు చేశారు. వారికి మరో 10 నుండి 15 లక్షలు అవసరం మరియు ఎటువంటి మూలం లేదు. ఆయన తమ్ముడు సినీ రచయిత శ్రీ సదాశివుని శ్రీనివాస్ (SS పట్నాయక్) గారు మమ్మల్ని సంప్రదించారు, మేము నిర్వాహకులు శ్రీ సుధాకర్‌గారితో చర్చించాము మరియు మా సభ్యులకు ఈ పనికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేసాము.

కాబట్టి, మాస్టర్ వరుణ్ ప్రాణాలను కాపాడేందుకు మా కుటుంబ సభ్యులకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము. దయచేసి అందరూ స్పందించండి.

ఫోన్ పే నెం 9848472818 మీకు కృతజ్ఞతలు.. - సంజుక్త పట్నాయుకుని ఈవెంట్ నంబర్ 11 కోసం మేము సేకరించిన నిధిని మేము ఇందుమూలంగా విరాళంగా ఇస్తున్నాము తేదీ : 07/04/ 24, ఆదివారం సమయం: వెంటనే సాయంత్రం 4. గంస్థలం: సుధాకర్ రావు గారి సోదరి నివాసం, వైజాగ్.

దయచేసి ఏవైనా సందేహాలుంటే మా అడ్మిని ప్రసాద్‌ని సంప్రదించండి.

## శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ 25వ కార్యక్రమము

శ్రీ వాండ్రంగి వెంకటేష్, గరివిడి, రిఫరెన్స్ తో విజయనగరం జిల్లా గరివిడి వాస్తవ్యులు శ్రీ మానాపురం సాయిరాం గారు, వయస్సు 45 సంవత్సరాలు, సంతానం ఇద్దరు పిల్లలు, సంవత్సరం క్రితం మానాపురం సాయిరాం గారికి పెరాల్సిస్ స్ట్రోక్ రావడంతో ఉపాధి కోల్పోయి జీవన విధానం కష్టంగా ఉందని, శిష్ట హెల్పింగ్ హేండ్స్ సొసైటీ సంస్థను ఆశ్రయించారు. ఈ విషయమై శిష్ట హెల్పింగ్ హాండ్స్ టీమ్ సభ్యులు, చీపురుపల్లి వాస్తవ్యురాలు శ్రీమతి బలివాడ లక్ష్మీ స్వయంగా వారి ఇంటికి వెళ్లి, వారి జీవన గతులు తెలుసుకొని వీరికి సహాయం అవసరమని నిర్ధారించారు. వారి ఇల్లు కూడా వర్షాలకు కూలిపోయే పరిస్థితుల్లో ఉందని తెలియజేశారు. శ్రీమతి సుమంగళి ఆసక్తి ప్రకారం, దాతలు ఇచ్చిన నిధులతో, జీవనోపాధి కోసం వీరిచే ఏదయినా చిన్న షాప్ పెట్టించి వారి కుటుంబానికి ఉపాధి కల్పించ వచ్చునని తెలియజే శారు. దాతలు ఈ క్రింది వాటి ద్వారా సిస్టా హెల్పింగ్ హ్యాండ్స్ కు మొత్తాన్ని బదిలీ చేయవచ్చు: ఫోన్ పే నెంబరు: 90630 29716 లేదా బ్యాంక్ అకౌంట్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియ అకౌంట్ నెంబరు: 018512010001226 అకౌంట్ టైప్: సేవింగ్స్ బ్రాంచ్: అక్కయ్యపాలెం,విశాఖపట్నం IFSC: UBIN0801852.

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg (Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —ఏ.ఐ.ఎస్.కే.ఏ.

## 2025 లో ఏ.ఐ.ఎస్.కే.ఏ. శతజయంతి ఉత్సవాలు

08/03/2024 నాటి ఒక కమ్యూనికేషన్లో, శ్రీ కృష్ణారావు డబ్బీరు శిష్టకరణం, 2025 లో ఎ.ఐ.ఎస్.కె.ఎ శతాబ్ది ఉత్సవాలకు వివిధ ఆఫీస్ బేరర్లను ప్రకటించారు.

**గవర్నింగ్ బాడీ**

శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు (కన్వీనర్)
శ్రీ పోలాకి అప్పారావు (కో - కన్వీనర్) (ఏపీ)
బెహరా రమేష్ చంద్ర పట్నాయక్ (కో-కన్వీనర్-1) (ఛత్తీస్గఢ్)
శ్రీ వాడాడ ఉమామహేశ్వరరావు (కో-కన్వీనర్-2) (పశ్చిమ బెంగాల్)

**గౌరవనీయ సలహాదారులు**

శ్రీ ఎస్.కె.సత్యమూర్తి (ముఖ్య సలహాదారు) (ఏపి)
శ్రీ మురళీ భగవాన్ (సలహాదారు) (ఏపీ)
శ్రీ డబ్బీరు గోపాల్ రావు పట్నాయక్ (ఏపీ)
శ్రీమతి లక్ష్మీ రమణ మూర్తి (ఒడిషా)

**వర్కింగ్ కమిటీ**

డాక్టర్ చౌదరి ప్రసాద్ (బెంగళూరు)
శ్రీ డి.వి.రమణమూర్తి (హైదరాబాద్)
శ్రీ బర్లి విజయకుమార్ (హైదరాబాద్)
శ్రీమతి రాజకుమారి పాత్రో (రాయ్ పూర్)
శ్రీ డి. భరత్ కుమార్ (న్యూఢిల్లీ)
శ్రీ ఎం. గోపాలరావు (జట్నీ)
శ్రీ పి. శ్రీనివాసరావు (నాగపూర్)
డాక్టర్ సదాశివుని బాబూరావు (విశాఖపట్నం)
శ్రీ లుంబూరు శ్రీనివాసరావు (భిలాయి)
శ్రీ ఎన్ మహేశ్వర్ (భిలై)

**ప్రత్యేక ఆహ్వానితులు**

శ్రీ బెహరా భాస్కరరావు (ఏపీ)
శ్రీ యు.జె.ఎం.రావు (ఏపీ)
శ్రీ ఎస్.వి.రావు (తెలంగాణ)
శ్రీ ఎ.ఆర్.కె.రావు (తెలంగాణ)

**డేటా రీసెర్చ్ మరియు సపోర్ట్**

శ్రీ సదాశివుని లక్ష్మణరావు (విశాఖ)
శ్రీ బి.రామచంద్రరావు (శ్రీకాకుళం)
శ్రీ బి.నాగభూషణరావు (విజయనగరం)
శ్రీ డి.నరేష్ కుమార్ పట్నాయక్ (హైదరాబాద్)

అదే కమ్యూనికేషన్లో, వర్కింగ్ కమిటీ తమ ఆలోచనలు, ప్రతిపాదనల పంచుకోవడం కోసం ఒక వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. సభ్యులందరూ తమ విలువైన సమయాన్ని వెచ్చించి అమూల్యమైన సలహాలు ఇచ్చి ఈ కార్యక్రమానికి అనూహ్య విజయం చేకూర్చాలని కోరడం జరిగింది.

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## ఆర్టీసీ గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ లో ద్వితీయ స్థానం

గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ లో ద్వితీయ స్థానం అందుకున్నామని మహబూబ్ నగర్ జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వి. శ్రీదేవి తెలిపారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, అత్యధిక ఆదాయం సమకూర్చడం ఈ.పీ.కే, ఓ.ఆర్ ఇలా అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అవార్డు సాధించామని ఆమె అన్నారు. పోయిన అక్టోబర్ దసరా టైంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా సాగేందుకు యాజమాన్యం ప్రకటించిన వందరోజుల గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ అనే సరికొత్త నిర్ణయాన్ని అమలుపరిచి రాష్ట్రంలోని రెండవ స్థానం సాధించామని ఆమె తెలిపారు.



ఈ అవార్డు మార్చి ఏడవ తారీకు హైదరాబాద్ ఆర్టీసీ కళ్యాణ మండపంలో మంత్రి శ్రీ పున్నం ప్రభాకర్, తెలంగాణ ఆర్టీసీ ఎండి చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి 'లేఖ' అభినందనలు.

## ‘స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సమితి’ కన్వీనరు గా శ్రీ కృష్ణారావు ఎంపిక

24-3-2024 ఆదివారం నాడు హైదరాబాద్ లోని మియాపూర్ మెట్రోస్టేషన్ ఎదురుగ, పిల్లర్ 657, వసంతనగర్, గోకుల్ ఫ్లాట్స్ వేదికగా జరిగిన ‘స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సమితి’ ఆవిర్భావసభ లో ఆహూతుల సమక్షంలో మన ఆలిండియా శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు శిష్టకరణం గారిని ‘స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సమితి’ కి తెలంగాణా రాష్ట్ర కన్వీనరుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.




ఆంధ్రప్రదేశ్ లో ‘మానవత స్వచ్ఛంద సేవాసంస్థ’ అడుగుజాడలలో ఈ కొత్తగా ఏర్పడిన ‘స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సమితి’ ఎడ్యుకేషన్, చిరువ్యాపారులకు చేయూత మరియు అంతిమ యాత్ర సందర్భంగా పేద, ధనిక తేడా లేకుండా, కులమతాలకు అతీతంగా అవసరమైన వారికి వాహనం, ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు చేయడం లాంటి సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ సమితి ఫౌండర్ పెద్దలు శ్రీ జానకిరామ్ రాజుగారు, శ్రీ వర్మగారు తదితరులు ముందుకొచ్చి ఇటువంటి సేవాసంస్థను ప్రారంభిస్తున్నందుకు, అందులో తనని కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు శ్రీ కృష్ణారావు గారు కృతజ్ఞతలు తెలియజేశారు. వందమందికి పైగా హాజరయిన ఈ కార్యక్రమానికి ముప్పైమందికి పైగా మన శిష్టకరణంసేవాసంఘం (SWA) సభ్యులుండడం గర్వకారణం. వీరందరికీ శ్రీ కృష్ణారావుగారు ధన్యవాదాలు తెలిపారు. అన్నికులాల పేదలకు సేవలందించే ‘స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సమితి’ కన్వీనరుగా ఎంపికయిన శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు శిష్టకరణం గారికి అభినందనలు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## కంచరపాలెం సంఘ కార్యవర్గ సమావేశం

10.03.2024. నాడు విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కార్యవర్గం అత్యవసర సమావేశం లిల్లీపూట్స్ స్కూల్ లో జరిగింది.

తొలుత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, సంఘంలో ఉన్న మహిళలకు అయోధ్య రామ కిరీటం తో పాటు దుశ్శాలువాతో గౌరవించి, తాంబూలాదులతో సత్కరించారు.



శ్రీమతి కూరాడ పావని, శ్రీమతి కామేశ్వరి దేవి, శ్రీమతి దేవి మహంతి, శ్రీమతి రమామణి శ్రీధర్, శ్రీమతి సులోచన శ్రీ రామ్, శ్రీమతి సంధ్యారాణి జితేంద్ర, శ్రీమతి శర్వాణి శర్మ తదితర మహిళలకు, దంపతులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈనెల 24వ తేదీ, మధ్యాహ్నం రెండు గంటల నుంచి 6 గంటల వరకు మెగా వివాహ పరిచయ వేదిక శ్రీ నిరంజన్ మెడిటేషన్ హాల్, దొండపర్తి లో జరుగుతుందని కార్యవర్గం తీర్మానించింది. అదే రోజు విజయనగరంలో కూడా రెండు గంటల నుంచి ఆరు గంటల వరకు బృందావన్ అపార్ట్మెంట్స్ లో, విజయనగరం జిల్లాశిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గౌరీశ్వరరావు అధ్యక్షతన ఈ పరిచయ వేదిక నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. అప్పుడే విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం, విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం సేకరించిన వధూవరుల వివరాలతో కూడిన పుస్తకం ఒకే సమయంలో ఆవిష్కరించబడును.

నూతనంగా సంఘంలోకి కార్యవర్గ సభ్యునిగా శ్రీ గండ్రేటి శ్రీనివాసరావుని సభ్యుల ఆమోదంతో గౌరవంగా సత్కరించి తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమం లో శ్రీ సదాశివుని బాబురావు, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ పి.ఎన్ మూర్తి పట్నాయక్, శ్రీ వి.టి.వి పట్నాయక్, శ్రీ బాసూరి శ్రీనివాసరావు, శ్రీమతి కూరాడ పావని, చంద్రమహంతి గిరీష్ పట్నాయక్, ఒప్పంగి రమామణి, శ్రీమతి సంధ్య, శ్రీ పట్నాయకుని ఉదయ భాస్కర్, శ్రీ బలివాడ శ్రీరామ్ మూర్తి, శ్రీ కోడూరి రామకృష్ణ, ఎల్లే మహంతి, శ్రీమతి దేవి, శ్రీమతి శర్వాణి, శ్రీ ప్రవీణ్ కుమార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

*- బలివాడ హరిబాబు*

## శిష్టకరణ సామాజిక భవనం ప్రారంభోత్సవం

03.03.2024 శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక ఛాయ నగర్ మహలక్ష్మి నగర్ కాలనీ దగ్గర శిష్టికరణ సంఘం నూతన సామాజిక భవన నిర్మాణం కోసం ఎం.పీ నిధులతో సుమారు 30 లక్షలు, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే నిధులతో లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న భవన ప్రారంభోత్సవానికి పార్లమెంట్ సభ్యులు గౌ. ఎం.పి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌ. మాజీ ఎమ్మెల్యేగుండ లక్ష్మీదేవి గారు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.









ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ఆనాడు వై.ఎస్.ఆర్ హయాంలో శిష్టకరణాలను బీసీ నుంచి ఓబీసీలో చేర్చేందుకు కమిషన్‌కు తన సిఫార్సు గురుంచి, ఎంపీ రామ్మోహన్నాయుడు పార్లమెంట్లో, మోడీతో మరియు ఎన్‌సీబీసీ తో ఓబీసీ కొరకు తమ కృషి గురుంచి ప్రస్తావించారు.

శిష్టకరణ సంఘ రాష్ట్ర అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తాము కేంద్ర పరిధిలో ఓసీ జాబితాలో ఉన్నందున యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని కావున భవిష్యత్ తరాలనుదృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3.6లక్షల మంది శిష్టకరణ ప్రజలను ఓబీసీ లోకి చేర్చాల్సినఅవసరం ఉందన్నారు. భవన నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు. త్వరలో భవనంలో లైబ్రరీనిఏర్పాటు చేసి నిరుద్యోగ అభ్యర్థులకు అండగా నిలుస్తామని వివరించారు.

ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం.వీ పద్మావతి, శిష్టకరణ ప్రతినిధులు బలివాడ దయానిధి, పోలుమహం.తి జగన్‌మోహనరావు, లోచర్ల రమేష్, డబ్బీరు వాసు, సదాశివుని కృష్ణ, ఎన్.వీ.డీ మురళి, బెహరా రామచంద్ర రావు, ఆర్.వీ.ఎన్ శర్మ, డబ్బీరు శ్రీనివాసరావు, శ్రీనివాస్ పట్నాయక్, బలివాడ మల్లేశ్వరరావు, రిటైర్డ్ మెజిస్ట్రేట్ ఎస్ ప్రభాకరరావు మాస్టారు, ఎం.వీ.జె మోహనరావు, ఆర్ వైకుంఠరావు తదితురులు పాల్గొన్నారు.

## ఇస్కాఫ్ ఆధ్వర్యంలో జలదినోత్సవం

22-3-2024 నాడు అంతర్జాతీయ జలదినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కోపరేషన్ అండ్ ఫ్రెండ్ షిప్ (ISCUF) సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం పట్టణంలో జి.వి.యమ్.సి గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు పాల్గొని నీటియొక్క ఆవశ్యకత, జనసాంద్రత ఎక్కువవడంవలన భూమిలో నీటి శాతం తగ్గి భవిష్యత్తులో మానవ మనుగడకు పెనుముప్పు వచ్చే విధంగా ఉందని, ఇప్పటినుండే నీటిని పొదుపుగా వాడి, ప్రతీ జీవికీ అత్యవసరమైన నీటి పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలంతా నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి ఉగ్రనరసింహమూర్తి, మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ వి బాలమోహన్ దాస్, ఆంధ్రా యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి రాజమాణిక్య, శ్రీ పాలతేరు బాలాగా, శ్రీమతి కూరాడపావని, తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## కంచర పాలెం సంఘం వారి మెగా వివాహ వేదిక విజయవంతం

కాకినాడ, పాలకొండ, శ్రీకాకుళం, ఒడిస్సా, రాజమండ్రి వంటి ప్రాంతాల నుంచి బంధువులు రావడం, మాపై ఉన్న నమ్మకం... అదే నన్ను, మా కార్యవర్గాన్ని ఇటువంటి సేవా కార్యక్రమాల వైపు నడిపిస్తుంది చక్కని మెడిటేషన్ హాల్, అన్ని సౌకర్యాలతో నిర్మితమైనది. మన శిష్టకరణ బంధువులతో నిండిపోయాయి. కార్యక్రమ విజయానికి, ముఖ్యంగా మా సంఘ కార్యవర్గం నిర్వహించిన, పరివారంతో ఓపికగా పొల్లు పోకుండా ఆశాంతం, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. చక్కని ఆధ్యాత్మికతతో నిండిపోయిన మెడిటేషన్ హాల్ పులకించిపోయింది. హాలు చుట్టూ ఆధ్యాత్మికత వెల్లివిరిసి, ఆత్మీయ బంధువుల మధ్య విజయవంతమైనది. ఈ కార్యక్రమం జయకేతనం చేయడానికి నాతోపాటు అహోరాత్రులు శ్రమించిన మా కార్యవర్గానికి, ఆశీర్వదించిన మన బంధువులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, సంఘం ఎదుగుదలను మరోసారి ప్రత్యక్షంగా చూసిన నేను సంఘానికి ఎంత పొగిడిన తక్కువే. ప్రాంగణం ఇచ్చిన శ్రీ డబ్బీరు గోపీకృష్ణ దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ప్రతీప్రాంతం నుంచి 30ఏళ్ళ కుర్రాళ్ల దగ్గర నుండి 80ఏళ్ళ సీనియర్ సిటీజన్స్ హాజరయ్యారు. చాలా మంది వివాహ వేదిక కదా! అందుకే ఈ జనప్రవాహం.. అంటారు. ఇది అచ్చు తప్పు. సంఘం, సంఘం పట్ల నిబద్ధత, అది ఆచరించే పద్ధతి నా భావజాలల్ని, ఆ మెదించే అభిమానులు, బంధువులు ఉండుట వల్ల అంటే అర్థం అవుతుంది. మధ్యాహ్నం రెండుగంటలకు ప్రారంభం అయిన వేదిక సాయంత్రం ఆరుగంటల వరకు కొనసాగింది... ఎంతో మంది పెద్దలు సంఘానికి మార్గదర్శనం చేసే మాటలు వారి అనుభవాన్ని సూచించాయి. సంఘం ఎదుగుదల లో ఎదురుకున్న సవాళ్లను వారి మాటల్లో చక్కగా వివరించారు. ఏ శిష్టకరణ సంఘానికి వ్యతిరేకంగా కాకుండా భినత్వం లో ఏకత్వాన్ని చూపుతూ మన సంఘము నడిచిందనటంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక.. అతిథి గా హాజరైన బలివాడ కవిత గారి ప్రసంగం, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సుదర్శన్ క్రియా యోగ భావోద్రేక నియంత్రణపై చేసిన యోగా మెడిటేషన్ కౌన్సిలింగ్ విని పలువురు ఆహుతులయ్యారు. ప్రముఖ సంఘ సేవకులు శ్రీ డబ్బీరు గోపీకృష్ణ గారు శిష్టకరణ పేదలకు సామూహిక వివాహాలు జరిపించుటకు తన ఫౌండేషన్ ద్వారా తన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇది మరో శుభ పరిణామం. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ పోలుమతి ఉమామహేశ్వరరావు గారు.

నా సహచరుడు, జిల్లా శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ గేడబ ప్రభాకర్ దాస్ గారు, మా కార్యవర్గంలో ప్రముఖ పాత్ర పోషించిన శ్రీమతి కూరాడ పావని గారు, శ్రీ సదాశివుని బాబురావు గారు, శ్రీ మూర్తి పట్నాయక్ గారు, మా కార్యవర్గం నుంచి అధ్యక్షులు బలివాడ అప్పల నరసయ్య గారు, మా వర్కింగ్ అధ్యక్షులు శ్రీ వి.టి.బి పట్నాయక్ గారు, జి సత్య రావు గారు, మొదటి నుండి నా వెన్నంటే ఉండే బాసూరి శ్రీనివాస్ గారు, ఉదయ భాస్కర్ గారు, కోడూరి రామకృష్ణ గారు, ఎస్ మోహన్ రావు గారు, శ్రీ ఒప్పంగి శ్రీధర్ గారు, శ్రీ బలివాడ శ్రీరామ్ మూర్తి గారు, ఎల్జే మహంతి గారు, నౌపడ భరత్ వికాస్ గారు, ప్రవీణ్ కుమార్ గారు మాకు సహకరించగా, రిసెప్షన్ ఒక కీలకమైన విభాగం, ఈ విభాగంలో మొదటి నుంచి చివరి వరకు క్రమశిక్షణకు మారుపేరుగా సహకరించిన రఘుపాత్రుని ఇందిరా గారు, ఒప్పంగి రమామని గారు, సిహెచ్ గిరీష్ గారు, జి శ్రీనివాస్ గారు తో పాటు, రిసెప్షన్ విభాగము, వేదికపై రెండు విభాగాల్లో చక్కని చాకచక్య పాత్ర పోషించిన పట్టపు సంధ్యారాణి గారు, దేవీ మహంతి గారు మొదలగు కార్యవర్గ సభ్యులు చేసినటువంటి సేవలు మరువరానిది. ఆద్యంతం కార్యక్రమం మొదటి నుంచి చివరి వరకు వరుడు వధువుల తల్లిదండ్రుల పరిచయాలు వాళ్ళ డేటాలు సేకరించి అక్కడికక్కడే సంబంధాలు కుదుర్చుటకు చక్కని వేదిక అయింది. అటువంటి సమాచారాలు కూడా మాకు అందుతున్నాయి. సుమారు 108 Grooms 62 బ్రైడ్స్ డీటెయిల్స్ తోపాటు ఈ మధ్యకాలంలో పలువురు ప్రముఖులని కలిసి వారితో మాట మంతి మాటలుతో కూడిన పుస్తకం రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ



పోలుమహంతి ఉమా గారు, కవిత గారు, గోపి గారు, శ్రీ ప్రభాకర్ దాస్ గారు, సన్ మూర్తి గారు, తిలక్ గారు, యువత నాయకులు, మానాపురం సురేష్ గారు, నాగేశ్వరరావు గారు, జయరాంగారు, నౌపడ హరి ప్రభాకర్ గారు, డాక్టర్ కుప్పిలి సురేష్ గారు తో పాటు విశాఖ శిష్టకరణ సేవా సంఘం గౌ కార్యవర్గ సభ్యులం దరి సమక్షంలో, పలువురు ప్రముఖులతో ఈ పుస్తక ఆవిష్కరణ చేసి, వచ్చిన ప్రతి ఒక్కరికి అందించి, మీ మీ పిల్లల వివాహాలు కుదుర్చుటకు మా వంతు సహకారం అందించామని తెలియజేస్తూ, ఇంతటి ఘన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

*- బలివాడ హరిబాబు*

## ఆక్వా కల్చర్ పై శిక్షణా కార్యక్రమం



నిరుద్యోగ యువత ముప్పైమందికి ఆక్వా కల్చర్ పై శిక్షణ శిబిరాన్ని, చోడవరం లోని ఆర్క్ శిక్షణ కేంద్రంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంట్రప్రెన్యూర్ (నిమ్ స్మి) కేంద్ర ప్రభుత్వ సంస్థ అసోసియేట్ ఫాకల్టీ మెంబెర్ వివేక్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సేవ సంస్థ కార్యదర్శి కె. శ్రీనివాస్ సంధానకర్తగా వ్యవహరించి యువత స్వయం ఉపాధి మార్గాన్ని పట్టవలసిన అవసరం ఉందని అన్నారు. ఆర్క్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మత్స్యకారులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, నైపుణ్యం, నూతన మార్కెటింగ్ వొరవడులు అలవర్చుకోవడం ద్వారా మార్పు చెందాలి అని అన్నారు. ఫిష్ పికిల్స్, చిప్స్, లేస్ వంటివి మత్స్యసంపదతో చేయవొచ్చని సూచించారు.

## పాలకొల్లు కళా పరిషత్ 15 వ జాతీయ స్థాయి నాటికల పోటీలు



ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ మానాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో, పాలకొల్లు కళా పరిషత్ 15 వ జాతీయ స్థాయి నాటికల పోటీలను మార్చి 3, 4, 5 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ నాటిక లో పోటీలో 7 నాటికలు ప్రదర్శింపబడ్డాయి.

నాటిక పోటీల ప్రారంభోత్సవానికి పాలకొల్లు నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సి.పి ఇన్ ఛార్జ్ గుడాల గోపి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యు.డు మేకా శేషుబాబు పాల్గొనగా, ముగింపు సభలో పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు, ప్రముఖ సినీ నిర్మాత బన్నీ వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ లో నిర్వహించిన నంది నాటకోత్సవాలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన మానాపురం సత్యనారాయణ ను సత్కరించారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయ రంగం లో శిష్టకరణాలు

1) 3-3-2024 నాడు శ్రీ అక్కుమహంతిరాజాగారు, శ్రీ డొంకాడ అనిల్ కుమార్ గారు మరియు శ్రీ బలివాడసత్యారావు గార్ల ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి పార్టీ కార్యక్రమంలో విశాఖపట్నంలోని మధురవాడ, పి.యమ్ పాలెం, కార్ షెడ్ తదితర ప్రాంతాలలోని మన శిష్టకరణ కుటుంబాల ఇళ్ళకు వెళ్ళి వారిని మర్యాదపూర్వకంగా కలిసి, తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని తెలిపి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాలూరు మోహనరావు, శ్రీ బాసంగి తిరుపతిరావు, శ్రీ మానాపురం తిలక్ పట్నాయక్, శ్రీ బాసూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





2) గ్రామ పరిక్రమ యాత్ర:- భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా జాతీయ అధ్యక్షులు జే.పి.నడ్డా ఆదేశాలు మేరకు, రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి గ్రామ పరిక్రమ యాత్రకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం మండలంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యం లో వేములవలస గ్రామం నుంచి పూలమార్కెట్ మరియు ఆనందపురం, వెల్లంకి గ్రామం, పొడుగు పాలెం చందక, గొట్టిపల్లి గ్రామాలలో కేంద్రప్రభుత్వం రైతులకు ఇచ్చే పథకాలు గురించి వివరించడం జరిగింది.



3) మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీ లో వైయస్సార్ చేయూత 4వ విడత కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి అవంతి గారు మరియు శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ కంటిమహంతి చంద్రమౌళి ప్రారంభించడం జరిగింది.



4) బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీల తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గారిని ఆంధ్రప్రదేశ్ కరణం అభ్యుదయ ఫెడరేషన్ నాయకులు తిరుపతిలో గల ప్రముఖ హోటల్ నందు ఆత్మీయంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్చంతో సత్కరించడం జరిగింది.



5) ఎన్డీఏ మిత్ర పక్షాలు తరఫున విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున కేశినేని చిన్ని గారికి పేరు ప్రకటించారు. ఆ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ శుభాకాంక్షలు తెలియజేసారు.



6) విశాఖపట్నం, 18వ వార్డు, ఎం.వి.పి కాలనీలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఎం.వి.వి మరియు విశాఖపట్నం ఎం.పి అభ్యర్థి శ్రీమతి బోత్సా ఝాన్సీ గారు, విశాఖపట్నం మేయర్ శ్రీమతి హరి కుమారి, అనేక మంది తో పాటు శ్రీమతి కంటిమహంతి అనూష పట్నాయక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.





7) కొణతాలకు మద్దతు తెలిపిన శిష్ట కరణ తెలుగు దేశం సాధికార సమితి సంఘ నాయకులు. జనసేన, తెలుగుదేశం, బిజెపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ గారిని అనకాపల్లి లోని పార్టీ కార్యాలయంలో స్టేట్ తెలుగు దేశం శిష్ట కరణ సాధికార సమితి నాయకులు శ్రీ అక్కుమహంతి రాజా, అనకాపల్లి జిల్లా కన్వీన జక్కువ వెంకట గోపీనాథ రావు పట్నాయక్, మరియు సంఘం నాయకులు కలసి మద్దతు తెలియజేసారు,



8) గాజువాక నియోజకవర్గం నుంచి పల్లా శ్రీనువాసరావు గెలిపించాలని ఆకాంక్షిస్తూ ఆయన కష్టాలు తెలిసిన నాయకులు కనుక గాజువాక నియోజకవర్గం నకు పల్లా శ్రీనువాసరావు నాయకత్వం లోరాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు గారు అవసరం ఎంతైనా ఉంది అని నమ్ముతూఆయన గెలుపు కోసం మా శిష్ట కరణాలు మద్దతు ప్రకటిస్తతెలుగుదేశం గాజువాక పార్టీ ఆఫీసు లో ఆయనకు అభినందిస్తూ! ఆయన అత్యధిక మెజారిటీతో గెలుపును ఆకాంక్షిస్తూ సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో సర్వశ్రీ బలివాడ సత్యారా◌ాసంగి తిరుపతిరావు కరకవలస గౌరీ ప్రసాదరావ్రరరరతాపరావు శ్రీనువాసరావు మణిపాత్రుని సత్యనారాయణ బెహరా రాధాకుమారిబలివాడ విజయకుమారి నాగుమంత్రి వేంకటేశ్వరరావు ముంగండ సుబ్రమణ్యప్రసాద్ మంత్రి సత్యారావుసివ్వాం రమేష్ భాసురి శ్రీనువాసరావు పొట్నూరు ఫణీంద్ర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



9) శ్రీకాకుళం ఎంపి శ్రీ రామ్మోహన్నాయుడు ని కలిసిన సర్వశ్రీ బలివాడ సత్యారావు , తిరుపతి రావు పార్లమెంట్ లో మన ఓబీసీ కొరకు చర్చలో పాల్గొని మనకు ఓ బి సి అవశ్యకత వివరించి ప్రధాని దృష్టి కి తీసుకు వెళ్లినందుకు మరియు వచ్చే లోక్సభ ఎలేక్షన్స్ విజయం సాధించాలని ,తం సహకారం ఉంటుందని అభినందనలు తెలిపారు



10) బిజేపి విశాఖ జిల్లా అధ్యక్షులు మేడ పాటి రవీంద్ర రెడ్డి అధ్వర్యంలో విశాఖ జిల్లా బిజేపి పార్టీ కార్యాలయంలో బీజేపీ.టీడీపీ.జేనసేన.(NDA) కూటమి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ ను విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు రీ పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ కలవడం జరిగింది.

11) భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా నిలబడిన శ్రీ గంటా శ్రీనివాసరావు కలిసి అభినందించిన శ్రీ ప్రసాద్ రావు పట్నాయక్.

12) పార్లమెంట్ సభ్యులు గౌ GVL నరసింహా రావు గారు పార్టీ కార్య కలాపాలు ముగించుకొని ఢిల్లీ నుంచి విశాఖపట్నం చేరిన vizag ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం లభించింది.. పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కూరాడ పావని శ్రీ బాగ్గాం శ్రీనివాస్ ,శ్రీ హరిబాబు . మరియు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



*ఇచ్చిన విశేషాలు మాకు వచ్చినవి మరియ మా బృంద సేకరణ. రాజకీయ కార్యక్రమాల్లో శిష్టకరణ విషశేషాలు పంపగలరని ప్రార్థన.*

*- సేకరణ: జె.వి.చంద్రబాబు*

## శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాలు




ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శిష్టకరణం యువత మరియు శిష్టకరణం ఫౌండేషన్ సంయుక్తంగా ఈ ఏప్రిల్ ఏడో తేదీ ఆదివారం విశాఖపట్నంలోని ద్వారకా నగర్ అందున్న పబ్లిక్ లైబ్రరీలో ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉగాది వేడుకలు జరుపుతున్నాము. దీనికి మన కుటుంబ సభ్యులందరినీ పేరుపేరునా ఆహ్వానిస్తూ ఉన్నాము. కావున తాము అందరు విచ్చేసి ఈ ఉగాది సంబరాలను మరింత ఘనంగా జరుపుకోవడానికి మీ వంతు బాధ్యతగా మీరు కుటుంబాలతో తరలిరండి. ఉదయం 9 గంటలకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం ఒంటి గంటకు సహపంక్తి భోజనం. అనంతరం సన్మాన కార్యక్రమం. చివరగా సాయంత్రం నాలుగున్నరకు హై టి. కావున శిష్టకరణం కుటుంబ సభ్యులందరూ ఆదివారము గనుక కుటుంబాలతో కలిసి రండి ఈ ఉగాది వేడుకలు కలిసి చేసుకుందాం.

*- ఎం.ఎస్.కే, డబ్బిరు మానస, వినోద్, ఎస్.కే.వై టీమ్*

# సౌభ్రాతృత్వ పుట — ఒడిశా



## శిష్టకరణ్ అసోసియేషన్, భువనేశ్వర్ ఏ.జీ.ఎం ప్రకటన


SISTAKARAN ASSOCIATION
Bhubaneswar, Odisha

మన వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) మే 4 న, అంటే శనివారం, భువనేశ్వర్ లోని ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆఫ్ ఇండియాలో, రెడ్ క్రాస్ భవన్ ఎదురుగా, సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు జరుగుతుందని సభ్యులు మరియు బంధువులందరికీ తెలియజేయడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. దయచేసి మీ కుటుంబ సభ్యులు, బంధువులతో ఏజీఎం సమావేశానికి హాజరుకావాలని కోరుతున్నాం. ఏజీఎం ప్రోగ్రామ్ ఎజెండాను త్వరలోనే విడుదల చేయనున్నాము. బోర్డు పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలు, పిక్నిక్ ఈవెంట్ బహుమతులు, కోవిడ్ వారియర్ అవార్డులను పంపిణీ చేయాలని యోచిస్తున్నాం.

ఈ సందర్భంగా సమావేశానికి మీరు హాజరుకావడం అభినందనీయం.

నమస్కారాలు

*జేసీ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి, భువనేశ్వర్*

# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



## "అభ్యుదయం" - ఛత్తీస్గఢ్ సంఘం నిర్వహిస్తున్న ఆత్మీయ కలయిక కార్యక్రమం

ఛత్తీస్గఢ్ శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21, 2024 ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు (రోజంతా) ఆత్మీయ కలయిక - అభ్యుదయం నిర్వహిస్తున్నారు.

వేదిక - రైల్వే ఇన్స్టిట్యూట్, ఇంజనీరింగ్ కాలనీ, ఫఫదీహ్, రాయ్ పూర్.

రోజంతా కార్యక్రమంలో వివిధ రకాల వినోదాత్మక అంశాలు ఉంటాయి:

- యువక్-యువతి పరిచయ సమ్మేళనం (పెళ్లి పందిరి)
- సరదా ఆటలు, గ్రూప్ డిస్కషన్లు, పోటీలు మొదలైన వాటితో యూత్ వింగ్ యాక్టివిటీస్ 'ఇగ్నైట్-2'.
- కవి సమ్మేళనం 'సాహిత్య వాహిని', రికార్డ్ చేసిన వీడియో ప్రజెంటేషన్
- రాగం తలం పల్లవి (సాంస్కృతిక కార్యక్రమాలు)
- ప్రతిభావంతులైన విద్యార్థులకు అభినందనలు
- వైద్య శిబిరం

రోజంతా సరదాగా గడపడానికి ఈ కార్యక్రమానికి రండి. ఏప్రిల్ 21న అందరం కలిసి బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ చేద్దాం.

కార్యక్రమం:

- అల్పాహారం - ఉదయం 8:30
- ప్రారంభోత్సవం - ఉదయం 9:30
- వివాహ పరిచయ సమ్మేళనం, యువజన కార్యక్రమాలు - ఉదయం 10:30
- లంచ్ - మధ్యాహ్నం 1:00
- పరిచయ సమ్మేళనం, యువజన కార్యక్రమాలు కొనసాగుతాయి
- హై టీ - సాయంత్రం 4:30
- సాహిత్య వాహిని - సాయంత్రం 5:00
- సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మానాలు - సాయంత్రం 6:00
- డిన్నర్ - రాత్రి 9:00
- ముగింపు

పై కార్యక్రమాలన్నింటిలో మన బంధుమిత్రులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని కోరుతున్నాం.

సంప్రదించాల్సిన వ్యక్తులు:

యువక్ యువతి పరిచయ సమ్మేళనం - శ్రీమతి సంధ్య రాజ్ మరియు శ్రీ ఎన్.ఎన్.రావు, డి.ప్రభాకర్ రావు, శ్రీమతి ఎన్.శ్యామల, శ్రీమతి అనురాధ మంత్రి, శ్రీమతి ఎం.గిరిజ, శ్రీమతి జానకి, శ్రీమతి యు.సరళ, శ్రీ బి.రోహిత్, కృష్ణ (జున్ను) పట్నాయక్.

యూత్ యాక్టివిటీస్ ఇగ్నైట్-2, ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం - శ్రీమతి రాజేశ్వరి పాత్రో, శ్రీమతి చందన, శ్రీమతి సరళా పట్నాయక్, శ్రీమతి నేహా, శ్రీమతి సీమ, శ్రీమతి జ్యోతి మంత్రి, శ్రీమతి సుజాత ప్రసాద్ మరియు శ్రీమతి రమ్య రోహిత్, ఎస్. విజయలక్ష్మి.

రాగం తాళం పల్లవి సాంస్కృతిక కార్యక్రమానికి - శ్రీమతి సంధ్య, శ్రీమతి ఆర్తి ప్రసాద్, శ్రీమతి సి.హెచ్.శ్రీదేవి, శ్రీమతి సునీతారావు, శ్రీమతి అనురాధ పట్నాయక్, శ్రీమతి వాణీ రావు, శ్రీమతి జగదీశ్వరి.

ఈవెంట్ డైరెక్టర్ - సి.మోహన్ రావు పట్నాయక్.

మెడికల్ క్యాంప్ కోసం - శ్రీ రాజు మంత్రి, శ్రీ దుర్గాప్రసాద్, శ్రీ సతీష్, శ్రీ రాజేంద్రప్రసాద్, శ్రీ ఆర్ రమేష్, శ్రీ రమేష్ పాత్రో, శ్రీ పి రామ్మోహన్ రావు, శ్రీ ఎస్ ఎస్ పట్నాయక్ & శ్రీ ఎన్ శ్రీధర్ రావు.

మా ఆల్ టైమ్ ఫేవరెట్ మెంటర్స్:

- శ్రీ.డి.ఆర్.సి.పట్నాయక్
- శ్రీ బి.రమేష్ పట్నాయక్
- శ్రీ.సి.హెచ్.తిరుపతి రావు
- శ్రీమతి రాజకుమారి పాత్రో, శ్రీ పి.భాస్కర్

మిగతా మహిళా విభాగం సభ్యులు, సీ.జీ.ఎస్.కేఏ సభ్యులు మొత్తం కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.

గమనిక:- ప్రోగ్రామ్ షెడ్యూల్ సరళంగా ఉంటుంది.

భవదీయులు

*- యు.రవి పట్నాయక్*

## కల్యాణ పరిచయ వేదిక

ఉచిత రిజిస్ట్రేషన్.

ఛత్తీస్గఢ్ శిష్టకరణ సామూహిక పెండ్లి చూపులు...

మన కులబంధువులకు ఆహ్వానం...

మన కులబంధువుల సామూహిక పెండ్లి చూపులు ఛత్తీస్గఢ్ శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుటకు నిర్ణయించితిమి.

కావున వివాహం కావలసిన వధూవరుల తల్లిదండ్రులు ఈ అవకాశం ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుచున్నాము. వధువు, వరుడు వివరములు క్రింద ఇచ్చిన ప్రోఫార్మ్ లో పంపించ గోరుచున్నాము. ఈ సామూహిక పెండ్లిచూపులకు హాజరు అయిన తల్లిదండ్రులు వారి వారి వదువు, వరుడు తోనహ హాజరు కావలెను.

క్రింది నమూనాతో వివరములు 10.04.2024 సరికి పంపించవలెను.

ఈ కార్యక్రమం, ఏప్రిల్ 21, 2024 ఆత్మీయ కలయిక – “అభ్యుదయం” లో భాగంగా రైల్వే ఇన్స్టిట్యూట్, ఇంజనీరింగ్ కాలనీ, ఫఫదీహ్, రాయ్ పూర్ లో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు నిర్వహించబడుతుంది.

వివరములకు ఫోన్ నెం 9826191065/ 9424224628 లో మాట్లాడవచ్చు, వాట్సాప్ చేయవచ్చు.

పెండ్లి చూపుల తేదీ: 21.04.2024

వేదిక: రైల్వే ఇన్స్టిట్యూట్, ఇంజనీరింగ్ కాలనీ, ఫఫదీహ్, రాయ్ పూర్

వధువు, వరుడు వివరముల నమూనా:

| | |
|---|---|
| Bride / Groom | Job |
| Name | Package |
| Surname | Place. |
| Gothram | Father Job. |
| Date Of Birth | Home Town |
| Time Of Birth | Mother Name |
| Place Of Birth | Mother Surname |
| Star, Padam | Siblings |
| Height | Contact No |
| Education Qualificaton | Address |

# కలం స్నేహితులు

## చిత్ర కవితలు

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2024 మార్చి నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*

*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*









## సాహితీ సేవలో శిష్టకరణాలు – మార్చి 2024




1) సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. సభాధ్యక్షుడు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ కవి అనే పదాన్ని విశ్లేషించి, కవితా వస్తువు పదవిన్యాసాలతో అర్థం, భావం ఉన్నప్పుడే కవితకు సార్థకత ఉంటుందని తెలిపారు. కవితా విశ్లేషకుడు కె.జి. వేణు కబీర్‌దాసు గురించి సభకు పరిచయం చేశారు. కబీర్‌దాసును భక్తాగ్రగణ్యుడిగా వివరించారు.



2) డాక్టర్ మోటూరి నారాయణరావు కు సేవా రత్న పురస్కారం: హైదరాబాద్ శేరిలింగంపల్లి పట్టణంలోని, స్థానిక ప్రముఖ కవి రచయిత, దక్టర్ మోటూరి నారాయణరావు కి తెలుగు వెలుగు సాహిత్య వేదిక స్థాపితమై దిగ్విజయంగా 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భముగా ప్రధాన కార్యదర్శిగా, విశ్లేషకులుగా విశేష సేవలందించినందుకుగాను బహుకరించిన సేవారత్నపురస్కారం అందుకున్నారు.



3) ఎస్.కె.వై., శిష్టకరణం ఫౌండేషన్ నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భములో జరిపిన కవితల పోటీలో విజేతలుగా నిలచి ప్రశంశా పత్రములను పొందిన మన కుల ఆణిముత్యములైన. 1) పట్నాయకుని రామతాత, 2) సుదీప్త పట్నాయక్, 3) రాజారామణి, 4) బలివాడ లక్ష్మీప్రసన్న.

4) 937 వ సన్మానం అందుకున్న శ్రీకాకుళం ముద్దాడ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మన శిష్టకరణ సకళకళావల్లభుడు శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు.





5) చక్కని బాలగేయం రచించి ఉత్తమ రచనకు ఎంపికైన డా. డబ్బీరు శ్రీకాంత్ గారికి పసి(డి) హృదయాలు సమూహం తరుపున అభినందనలు.



6) విశాఖపట్నం చినవాల్తేరుకు చెందిన, పల్లంటి ఆదిలక్ష్మి చారిటబుల్ ట్రస్టు వారు నిర్వహించిన, జాతీయ స్థాయి కవితల పోటీలో ప్రోత్సాహక బహుమతిగా ప్రశంసాపత్రం + జ్ఞాపిక + నగదు బహుమతిగా సహస్ర రూకములు అందుకున్న శ్రీ రామకృష్ణ రావు (ప్రాసకవితల రామతాత).



7) ధరిత్రికి గొడుగై కవిత పదిఉత్తమ కవితలలో ఒకటి గా ఎంపికచేసిన రవళి మాసపత్రిక..ఆ కవితను రాసినకవి మన శిష్టకరణకవులు శ్రీ కుప్పిలి వెంకటరాజారావు గారు..మనకవులందరూ వివిధపత్రికలపోటీలకు పంపి పేరు సాధించాలని కోరుకుంటున్నాను. వీరికి అభినందనలు.



# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | శాలిని |
| ఇంటిపేరు | కల్లేపల్లి |
| తండ్రి పేరు | కె.కృష్ణారావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 18-Nov-1989 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వం సేవ రైల్వేస్ |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | 2వ వివాహం,DOB 83-88,RJMUNDRY,HYD,VIZAG |

| | |
|---|---|
| పేరు | సౌజన్య |
| ఇంటిపేరు | గర్భం |
| తండ్రి పేరు | జి. తిరుపతి రావు |
| గోత్రం | గౌతమి |
| పుట్టిన తేది | 5-Aug-1991 |
| నక్షత్రం | భరణి |
| ఎత్తు | 5' 1" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BA |
| ప్రాధాన్యత | డిగ్రీ పైన, ఉద్యోగం, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | వెంకట శ్రీ రేష్మి |
| ఇంటిపేరు | అల్లిబా |
| తండ్రి పేరు | ఎ. విద్యాసాగర్ |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 14-Nov-2000 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | ముంబై |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్‌వేర్, విదేశాలలో ఆసక్తి లేదు |



| | |
|---|---|
| పేరు | హరి సాయి ప్రీతం |
| ఇంటిపేరు | ఉదండరావు |
| తండ్రి పేరు | యు.శేషగిరి |
| గోత్రం | నాగంగిరస |
| పుట్టిన తేది | 8-Feb-1996 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్. ఉద్యోగి షిఫ్ట్ జాబ్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ పైన, ఉద్యోగం, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | రఘు వరుణ్ పట్నాయక్ |
| ఇంటిపేరు | కొండవలస |
| తండ్రి పేరు | రమేష్ పట్నాయక్ |
| గోత్రం | ఆత్రేయస |
| పుట్టిన తేది | 5-Apr-1994 |
| నక్షత్రం | శ్రవణ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ కాగ్నిజెంట్ |
| పనిచేసే స్థలం | న్యూజెర్సీ, USA |
| విద్యార్హత | MS |
| ప్రాధాన్యత | ఉద్యోగం/విద్య కోసం USA వెళ్లే ఆసక్తి |

| | |
|---|---|
| పేరు | ప్రవీణ్ పట్నాయక్ |
| ఇంటిపేరు | గర్భం |
| తండ్రి పేరు | జి. తిరుపతి రావు |
| గోత్రం | గౌతమి |
| పుట్టిన తేది | 5-Aug-1992 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5' 2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్-ఇండియా, స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | శశిధర్ |
| ఇంటిపేరు | డోనవతి |
| తండ్రి పేరు | డి. పుల్లయ్య |
| గోత్రం | |
| పుట్టిన తేది | 1-Mar-1994 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5'11" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ప్రాక్టీషనర్ |
| పనిచేసే స్థలం | విజయవాడ, AP |
| విద్యార్హత | B.PHARM |
| ప్రాధాన్యత | కడప రాయలసీమ మూలములు, BHMS, |

| | |
|---|---|
| పేరు | సాయి రామ్ |
| ఇంటిపేరు | ముత్యాల |
| తండ్రి పేరు | ఎం. సుబ్రమణ్యం |
| గోత్రం | నాగేంద్ర |
| పుట్టిన తేది | 24-May-1992 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్. ఉద్యోగి విప్రో |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | అందంగా, డిగ్రీ & అంతకంటే ఎక్కువ, |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# శిష్టకరణ ఉద్యోగార్థులు

ఈ పేజీ శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ వారి సౌజన్యంతో.

ఈ పేజీలో కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చూస్తున్న శిష్టకరణం అభ్యర్థుల సంక్షిప్త ప్రొఫైల్స్ ఇవ్వడం జరిగింది. శిష్టకరణ పారిశ్రామికవేత్తలు, ప్రభావవంతమైన స్థానాల్లో ఉన్నవారు, లేదా పరిశ్రమలో సహాయం చేయగల పరిచయస్తులు ఉన్నవారు సాధ్యమైనంత వరకు ఉపాధి అవకాశాలున్నచోట మన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాము.


| | | | |
|---|---|---|---|
| Harika Palavalasa Id: 1<br>B.Tech, Electrical, 2023<br>Fresher with Python and office tools skills | Sriharsha Munagavalasa Id: 3<br>B.Sc , Computer Sc, 2019<br>Networking, lan connection,internet troubleshooting,system troubleshooting, | Naveen Kumar Gadagamma Id: 4<br>B. Com, Commerce, 2020<br>Fresher with commerce background | Jeeshitha V Id: 5<br>B.Tech, CSE, 2023<br>C, Java,Python,JS,HTML,CSS, Database management , MySQL., AI, Web |
| Srilekha Behara Id: 6<br>MBA , Finance<br>SAP Security & GRC; System Operator 8 months | Ramya Gara Id: 7<br>B.Tech, CSE, 2022<br>Fresher with SQL, DataBase, Developer | Swaranalatha P Id: 9<br>B. Com, MBA (HR), MBA, 1999<br>As teacher 10 yrs. PGD Biz Mgt, PGDCA | Harshavardhan Patnaik Uriti Id: 10<br>B.Tech , ECE, 2023<br>Fresher with C, Basics of Java Skills |
| Chandana Rani Regulavalasa Id: 12<br>B.Tech , ECE, 2023<br>SAP MM Associate Consultant and Business Process and Integration of MM | Swetha Lakshmi Nagumantri Id: 13<br>B.Tech, CSE, 2023<br>JavaScript, HTML5, CSS3., SQL, OPPS | Dinesh Kumar Patnaik D Id: 14<br>MBA, 2021<br>Senior process trainer for new hires | Bhuvana Shanmukha Anajali K Id: 17<br>B. Tech, CSE, 2024<br>Student |
| Pramod Patnaik Id: 19<br>B. Com / MBA, 2019<br>Dispatch/Inventory Ops., Executive in Outbound department in FLIPKART | Anuradha Ramadugu Id: 21<br>Graduate, 2005<br>14 years exp. in extensive Branch Banking, strategic thinker & team builder. | Baggam Pavan Kumar Id: 22<br>Diploma , Mechanical, 2012<br>5 years in Safety, Adv. Dip. In Fire & Safety. Worked POWER MECH, 2x660 mw | Prasanna Teja K Id: 24<br>B.Sc , Computer Sc, 2019<br>4 years as Mee Seva Computer Operator |
| Ramana Murthy Karakavalasa Id: 25<br>B. Com., 1994<br>Marketing ; 20 years is Vizag Steel Plant | NagaGayathri Dadhi Rao Id: 26<br>B. Com., 2014<br>1 year - Voice Process; 6+ years previously in Banking and Operations. | Swathi Ananthapatnaikuni Id: 27<br>MCA., 2014<br>Exp. In backend Java; Software design & dev; Java Web dev. using JSP and Servlets | Prataparao Srinivasa Bhargav Id: 28<br>B. Tech., IT, 2021<br>Exp. in Machine Learning (Textract) at AWS; HTML, CSS, BOOTSTRAP |
| Venkata Siva Balaji Itika Id: 29<br>MCA., 2022<br>Well conversant with C, C++, C#, Java and Python | Tarun Kumar Ponnada Id: 30<br>B.Tech, CSE, 2017<br>2 yrs in SW Dev; Informatica Power Center 10.5, Wins Cp, Putty, JIIRA, Citrix | Kuppili Sai Adithya Id: 32<br>B. Sc, MPC, 2014<br>5.7 yrs (IT, Telecom, Bank), 3 years in Analysis and Telecom billing operations. | Sairaaj Patro Y Id: 33<br>B. Tech, ECE, 2023<br>Python, C++ ,SQL , Express.js, MongoDB, REST APIs , MySQL, Matlab |
| Deepak Kumar Id: 34<br>B.Tech, CSE, 2023<br>Data Analytics, Data Visualization, MS-SQL, MS-Power BI,Tableau,Python; | Panchali Akshaya Patnaik Id: 35<br>B. Tech, ECE, 2024<br>In B. Tech final year ith AWS AI-ML Virtual Internship | Prasanthi Raghupatruni Id: 36<br>B. Tech, ECE, 2022<br>Data science using Python; Big Data, Data Analytics concepts, R- programming. | Cherukuwada Poojitha Rani Id: 37<br>B.Tech, Civil, 2023<br>C language and AUTO CAD |
| Cherukuwada Geetha Bhargavi Id: 38<br>B. Tech , Mechanical, 2022<br>CATIA in ANUCET in association with APSSDC, SQL, Python | Bharat Kumar Kagapu Id: 39<br>B. Sc<br>12+years experience in the business management and having proven success | Gunuru Satya Venkata Vinay Id: 40<br>B. Sc, MPC, 2022<br>Fresher with Chemistry Background | Vappangi Umesh Jayachand Id: 41<br>B. Tech , Mechanical, 2023<br>CATIA V5,AutoCAD,Solid Works,Autodesk Fusion 360, Nx CAD, Cero, ANSYS, CNC |
| Murali Krishna S Id: 42<br>B. Com.<br>12 yrs insurance, banking, SBI Life; Role : Operations Senior Associate | Nagumantri L Narasimha Murthy Id: 43<br>MCA., 2014<br>Java (J2EE), 1.8 yrs exp. in SAP Hybris implementing E-Commerce application. | Sreelakshmi Uriti Id: 44<br>B. Tech, EEE, 2018<br>C#.Net,Web Technologies: ASP.Net, ASP.NET MVC; Microsoft SQL Server | K Sangeeta Patnaik Id: 45<br>Intermediate, MPC, 2013<br>MS-Word |
| Lavanya Naupada Id: 46<br>B. Tech, IT, 2023<br>SOC cyber attacks and tools | Kasimahanty Sruti Id: 47<br>B. Com, MBA (HR), MBA(HR), 2023<br>Fresher 2023 passout | Soma Harish Id: 48<br>B. Sc, MBA, MBA, 2021<br>Hands on knowledge of UI Tools HTML-4 & 5, CSS-2 &3, Javascript, JQuery, AJAX, | B Jai Kishore Id: 49<br>B. Tech, IT, 2024<br>C, HTML, CSS, Python, Java(Basics) |
| Beram Onija Sri Durga Shravani Id: 50<br>B. Tech, IT, 202<br>Java,C Programming,C++ Programming,HTML | Baggam Id: 51<br>B. Tech, ECE, 2023<br>Basics in C, Python, HTML,Salesforce Admin and Manual Testing. | Durga Prasad Palivela Id: 52<br>MCA., 2003<br>12+Yrs. Exp in Testing, incl. 10+ years in manual testing Client/Server & Web Apps. | B Sai Sampath Id: 53<br>B.Tech, CSE, 2022<br>Certified in core java/J2ee & Oracle database (Sql,PLsql) |
| Monica Sravanthi B Id: 54<br>B.Tech, CSE, 2021<br>HTML, Java, Python programming | Dinesh Pedapenki Id: 55<br>B.Tech, ECE, 2023<br>Languages : C++, Python, Java Web Languages: HTML, CSS Database : | Vijaya Bhargavi Khandavalli Id: 56<br>MCA., 2023<br>Python with DSA, HTML&CSS, JavaScript, Angularjs, SQL | Karakavalasa Apoorva Sai Id: 57<br>B. Sc, CSE, 2023<br>Knowledge in Power BI and statistics and SQL |
| Manasa Rupamani Y Id: 58<br>B.Tech, ECE, 2015<br>3.5 yrs as "Jr. Engineer" Skills : C programming, Embedded C,M S Office | | | |

సంభావ్య ఉద్యోగ ప్రదాతలు ఇక్కడ సంప్రదించవచ్చు: srinivaskasimahanthi@gmail.com లేదా 99594 73187.

అభ్యర్థులు తమ బయోడేటాను ఇక్కడ ఈమెయిల్ చేయవచ్చు: swajobmela@gmail.com.

# ప్రతిభాస్థలి


## శ్రీమతి నళిని మంగపతి గారి ఇంకొన్ని కళాకృతులు








హైదరాబాద్ కు చెందిన స్వర్గీయ శ్రీ కుప్పిలి మంగపతిరావు (ఐఎఎస్ అధికారి) సతీమణి శ్రీమతి నళిని నుండి పెన్సిల్ వర్క్, ఆయిల్ పెయింటింగ్స్, చిత్రపటాలపై ప్రయోగాలు వంటి మరికొన్ని కళాకృతులను 'లేఖ' పంచుకోవడం ఆనందంగా ఉంది. తన మనవరాళ్లతో గడిపే సమయాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా వివిధ కళారూపాలను తన అభిరుచిగా మలుచుకోవడం ప్రసంశనీయం.



## చి. ఆర్యేష్ వేసిన చక్కని ఆర్ట్

బెంగళూరుకు చెందిన శ్రీమతి బగ్గాం సుజాత మనవడు, శ్రీ లక్ష్మీధరమహంతి నిఖిల్ మరియు శ్రీమతి లక్ష్మీధరమహంతి (బగ్గాం) శిరీష గారి అబ్బాయి చి. లక్ష్మీధరమహంతి ఆర్యేష్ (2వ తరగతి, మాన్సూన్ పబ్లిక్ స్కూలు) వేసిన చక్కని ఆర్ట్. అభినందనలు.






# వ్యవస్థాపక సీమ

## వ్యాపార రంగం లో శిష్టకరణాలు

1) విశాఖపట్నంలోని మర్రిపాలెం శ్రీనివాసవీధిలో మన శిష్టకరణం వ్యాపారవేత్త శ్రీ కంఠిమహంతి మదన్ కుమార్ మరియు శ్రీమతి వనితారాణి గార్లు శ్రీ వెంకటసాయి గణపతి ఎంటర్ ప్రైజెస్ అనే పేరుతో హోల్ సేల్, రిటైల్ పేపర్ ప్లేట్ మరియు ముడిసరుకులు అన్నీ దొరికే వ్యాపారం ప్రారంభించి విజయవంతంగా నడుపుతున్నారు.

2) హైదరాబాదుకి చెందిన మన శిష్టకరణ వ్యాపారవేత్త శ్రీ ముంగండ వి.వి సత్యన్నారాయణగారు చక్రిణి హోమ్ ఆటోమేషన్ సిస్టం పేరుతో చక్కని వ్యాపారసంస్థను, నవీన పద్ధతులైన హోమ్ ఆటోమేషన్ సిస్టమ్ ను అందిస్తున్నారు. ఇది ఎంతో పాపులర్ అయింది. అలాగే సీసీటీవీ, ఫైర్ అలారం, సోలార్ ఫెన్సింగ్, బయోమెట్రిక్, క్యాష్ కౌంటింగ్ మెషీన్లు లాంటివి కూడా అందిస్తున్నారు.

సంప్రదించవలిసిన నెంబర్: 9848041230/040-35573788.
వాట్సాప్: 9348141230.

# ఆరోగ్యమస్తు

## ప్రతి రోజూ గుడ్డు తినడం ఆరోగ్యకరమా?

చిన్నపిల్లలు మొదలుకొని, ముసలివారి వరకు డాక్టర్లు గుడ్డు తినమని చెబుతారు. కోడిగుడ్డు ఎదిగే పిల్లలకు చాలినన్ని ప్రొటీన్లను అందజేస్తుంది. పోషకాహార లేమితో బాధపడేవారిని రోజుకో గుడ్డు తినాల్సిందిగా వైద్యులు సలహాలిస్తుంటారు. గుడ్ల వాడకాన్ని, దానిలోని ఆరోగ్య ప్రయోజనాల్ని ప్రపంచవ్యాప్తంగా గల ప్రజలకు తెలియజెప్పుతూ ప్రతియేట అక్టోబరు రెండో శుక్రవారం నాడు 'వరల్డ్ ఎగ్ డే' నిర్వహించడం జరుగుతుంది.

మన దేశంలో గుడ్డు వాడకం అధికమనే చెప్పాలి. గుడ్డును పలు రూపాలలో ఆహారంగా తీసుకుంటారు. పచ్చి గుడ్డుసొనను నోటిలో పోసుకొని మింగడం, గుడ్డును ఉడికించి తినడం, ఉడికించిన గుడ్డు బ్రెడ్ ని కలిపి టోస్ట్‌గా కూడా తీసుకుంటారు. అంతేకాకుండా గుడ్డు ను పలావుల్లో, బిర్యానిలో రుచికోసం వాడతారు, బేకరీలలో కేకుల తయారీల్లో గుడ్డును విరివిగా వాడుతారు. గుడ్డు ఆమ్లెట్, బుల్స్ ఐ, ఎగ్ ఫ్రై కూరగా వాడుతారు. గుడ్డు ఏ ఒక్క వయసువారికో పరిమితమైన ఆహారం కాదు. బాల్యం నుండి వృద్ధాప్యం వరకు అన్ని వయసులలో స్త్రీ పురుషులు భేదం లేకుండా గుడ్డును తీసుకుంటారు.

గుడ్డుమీద జరుగుతున్న పరిశోధనలు ఏటా కొత్త ఫలితాలను ఇస్తూనేవున్నాయి. గుడ్డును తీసుకోవాల్సిన అవసరాన్ని పదే పదే నొక్కిచె బుతున్నారు. ఉదయం అల్పాహారంతో గుడ్డు తీసుకోవడం మంచిదని తాజా అధ్యయనము లో తేలినది. గుడ్డులో సొన శక్తినిస్తుంది. శరీరంలో ప్రతి అవయవం మీద గుడ్డు ప్రభావం చూపుతుంది. గుడ్డును శాకాహారంగా ప్రకటించి అందరికీ గుడ్డు అందించాలనే ఉద్యమం ఇటీవలి కాలంలో ఊపందుకుంది.

గుడ్డు ద్వారా మనకందే పోషకాలు: క్యాలరీలు: 70-80, ప్రోటీన్లు : 6 గ్రాములు, క్రొవ్వులు: 5 గ్రాములు, కొలెస్టిరాల్: 190 గ్రాములు, నీరు: 87%, గుడ్డులో పలురకాల లవణాలు, అరుదైన లవణాలతో పాటు ఫాస్పరస్, అయోడిన్, సెలీనియం, ఐరన్, జింక్‌లు ఉన్నాయి. ఇవన్నీ శరీరానికి మేలు చేసేవే.

కోడిగుడ్డుతో ఉపయోగాలు (మంచి చేసేవి):

గుడ్డు పౌష్టికాహారం. శరీరానికి కావల్సిన పోషకాలన్నీ ఇందులో ఉంటాయి. పిల్లల పెరుగుదలకు మంచిది. కూరగా వాడుకోవచ్చు. గుడ్డు తింటే దృష్టికి ఎంతో మేలు కలుగుతుంది. రోజు గుడ్డు తినేవారికి శుక్లాలు వచ్చే అవకాశం బాగా తగ్గుతుంది.

గుడ్డు తక్కువ క్యాలరీలు శక్తిని ఇస్తుంది. సాధారణ సైజు గుడ్డు 80 క్యాలరీలు శక్తిని అందిస్తుంది. కాబట్టి డైటింగ్‌లో ఉన్నవారు కూడా గుడ్డును తీసుకోవచ్చు. బరువు తగ్గేందుకు గుడ్డు పనికొస్తుంది. అందులో ఉన్న నాణ్యమైన ప్రోటీన్ల వల్ల గుడ్డు తీసుకోగానే కడుపు నిండినట్టుగా అవుతుంది. ఎక్కువ ఆహారం తీసుకోనివ్వదు. అందువల్ల పరిమిత ఆహారం తీసుకొని బరువును నియంత్రించుకోగలుగుతారు.

గుడ్డు తినటం వల్ల గుండె జబ్బులు పెరుగుతాయన్నది అపోహ మాత్రమేనని ఒక అధ్యయనం వల్ల వెల్లడయ్యింది. వాస్తవంగా గుడ్డు తినేవారిలో రక్తనాళాలు మూసుకుపో వటం లేదా గుడెజబ్బులు రావటం బాగా తక్కువగా ఉంటుందంటున్నారు నిపుణులు.

మెదడుకు ఆరోగ్యాన్నిచ్చే పదార్థాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డుసొనలో 300 మైక్రోగ్రాములు కోలిన్ అనే పోషక పదార్థం ఉంది. ఇది మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మెదడులో సమాచార రవాణాన్ని మెరుగుపరుస్తుంది, మెదడు నుండి సంకేతాలు వేగంగా చేరవేయడంలో కూడా కోలిన్ ప్రాత్ర వహిస్తుంది.

గుడ్డులో ఉన్న ఐరన్ శరీరం చాలా సులభంగా గ్రహిస్తుంది. అలా గ్రహించే రూపంలో ఐరన్ ఉన్నందున గుడ్డు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది.

గుడ్డును ఆహారంగా తీసుకోవటానికి, కొలెస్ట్రాల్ కి ఎటువంటి సంబంధం లేదు. ప్రతి రోజూ రెండు కోడి గుడ్లు తీసుకునే వారికి లిపిడ్స్ లో ఎటువంటి మార్పు లేకపోవడం గమనించారు. పైగా గుడ్డు వలన శరీరానికి మేలు చేసే కొలెస్ట్రాల్ పెరుగుతుందని తేలింది. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడే శక్తి గుడ్డుకి ఉందని పరిశోధనల్లో తేలింది. ఒక అధ్యయనంలో, వారంలో 6 రోజులు గుడ్డు ఆహారంగా స్త్రీలకు ఇచ్చారు. అప్పుడు వారిలో రొమ్ము క్యాన్సర్ బారిన పడే అవకాశం 44 శాతం తగ్గినట్లు తేలినది.

గుడ్డు వలన శిరోజాల ఆరోగ్యం పెరుగుతాయి. గుడ్డులో ఉన్న సల్ఫర్, పలురకాల విటమిన్లు, లవణాల వల్ల శిరోజాలకు మంచి పోషణ లభిస్తుంది. మనుషుల గోళ్ళకు మంచి ఆరోగ్యాన్ని గుడ్డు అందిస్తుంది. గుడ్డులోని ప్రోటీన్ల వల్ల యవ్వనంలో కండరాలకు బలం, చక్కని రూపం ఏర్పడుతుంది.

పాటించవలసిన జాగ్రత్తలు (ఆ కొద్ది నష్టాలూ ఉండకుండా):

గుడ్డును బాగా ఉడికించి అందులోని బాక్టీరియాను పూర్తిగా సంహరించబడేలా చూసుకోవాలి. బాక్టీరియా వల్ల శరీరానికి నష్టం జరుగుతుంది.

పచ్చి గుడ్డు తినడం మంచిదికాదు. తెల్లసొనలో ఎవిడిన్ అనే గ్లైకో ప్రొటీన్ ఉన్నందున అది 'బి -విటమిన్' ను శరీరానికి అందనీయకుండా చేస్తుంది.

కొలెస్ట్రాల్ జబ్బులతో బాధపడుతున్నవారు గుడ్డును తీసుకోరాదు.

టైప్ 2 డయాబిటీస్ ( టైప్ -2 మధుమేహం ) ఉన్నవారు గుడ్డును వాడరాదు. రిస్క్‌ను ఎక్కువ చేస్తుందని రిపోర్టులున్నాయి.

కొంతమందిలో ఫుడ్ ఎలర్జీ కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు చెప్తున్నాయి. కావున ఫుడ్ ఎలర్జీ ఉన్నవారు గుడ్డు తీసుకోరాదు. కొన్ని యాంటిబయోటిక్స్ మందులు, ఉదాహరణకి సెఫలోస్పోరిన్ అనే యాంటీ బయోటిక్స్ మందు, వాడేవారిలో గుడ్డు పని చేయక పోవచ్చు. ఇది యాంటిబయోటిక్ రెసిస్టెంట్.

- సేకరణ: జె వి చంద్రబాబు

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పై అవగాహన - డా. కుప్పిలి సురేష్ బాబు

క్యాన్సర్ వచ్చిన రోగం కంటే ఆరోగ్యం మీద భయమే మనిషిని మరింత కుంగదీస్తుంది. ప్రపంచ కేన్సర్ దినం ఒక ముఖ్య ఉద్దేశం క్యాన్సర్ పై అపోహలను తొలగించి, ప్రజలకు అవగాహన కలిగించి, సరైన చికిత్స, అందించి, మరణాలను నివారించడం. ఒకసారి శరీరంలో క్యాన్సర్ వస్తే జీవితాంతము నరకమే.

ప్రారంభంలో క్యాన్సర్ను గుర్తిస్తే చికిత్స సాధ్యమే, క్యాన్సర్ అంటే ఏమనగా - సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించబడుతుంది. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది ఏర్పరిచే కణ సమూహాలను ట్యూమర్ లేదా కనితి అని అంటారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక నృష్టమైన విధి ఉండదు.

ఈ కేన్సర్ ప్రపంచంలో అత్యంత ఖరీదైన వ్యాధి, మూడింట రెండు వంతుల మరణాలు క్యాన్సర్ మరణాలు, పేద మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తాయి. క్యాన్సరు శరీరంలో ఏ భాగానికైనా రావచ్చు అనగా నోరు, గొంతు, ఎముకలు, చర్మము, థైరాయిడ్, గర్భాశయం, మొదలగునవి. దీనికి లింగ భేదం గాని వయోభేదం గాని లేదు. కారణాలు ఏమనగా - వైరస్ ఆంకో జన్యువు ల ప్రభావం వలన, ట్యూమర్ అణచివేత జన్యువులను కోల్పోవడం, వాటిలో ఉత్పరివర్తనాలు కలగటం, క్రోమోజోములు అరుదుగా స్థానభ్రంశం చెందడం, కొన్ని రకాల కాలుష్యం, రేడియేషన్, రసాయనాలు, మద్యం, పొగ త్రాగడం, ఆహార పదార్థం లో రంగులు, రసాయనాలు వాడడం, హార్మోన్ లు అధికంగా వాడడం, అధిక బరువు, కాలుష్యం, క్రిమిసంహారకాలు, తరచూ వేధించే ఇన్ఫెక్షన్స్. గర్భాశయ ముఖద్వారం మనకు వచ్చే క్యాన్సర్ కారణమైన హెచ్పీవీ వైరస్ కాబట్టి దీనికి వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చు.

లక్షణాలు ఏమనగా - శరీరం మీద మానని పుండు, అసహజ రక్తస్రావము, కనితి పెరుగుతుండడం, తగ్గని వేధించే దగ్గు, గొంతు బొంగురు పోవడం, మింగడం కష్టంగా ఉండడం, మలంలో రక్తం పడడం, మలవిసర్జనలో మార్పు రావడం.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా - క్యాన్సర్ నివారణకు భౌతిక, శారీరక పరీక్ష, వ్యాధి సంబంధిత పరీక్షలు, ఎండోస్కోపీ, లారెంజ్ స్కోపీ, బ్రాంకో స్కోపీ, వ్యాధి దశను తెలుసుకొనుటకు జీవాణు పరీక్ష లేదా బయాప్సి, పెట్ స్కాన్, ఎంఆర్ఐ, సిటి స్కాన్, ఎక్స్రే తదితర పరీక్షలు.

చికిత్స ఏమనగా - శస్త్ర చికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్మ్యునో థెరపీ, మొదలగు చికిత్సలు ఆరోగ్యకరమైన జీవన శైలి, మార్పులు చేసుకోవడం. క్యాన్సర్ ఏదో ఒక శరీర భాగానికి పరిమితమై ఉంటే దానిని బెనిన్ ట్యూమర్ అంటారు, అలా కాకుండా ఒక కనితి చుట్టుపక్కల అవయవాలను కూడా ప్రభావితం చేస్తే దానిని మాలిగ్నెంట్ ట్యూమర్లు అంటారు. దేహంలో ఏర్పడిన ప్రాంతం నుంచి వేరొక ప్రాంతంలోకి చేరి ద్వితీయ ట్యూమర్లను ఏర్పడడాన్ని మెటస్టాసిస్ అంటారు.

ప్రారంభంలోనే క్యాన్సర్ ను గుర్తించి తగిన చికిత్స చేస్తే క్యాన్సర్ ను నివారించడం పెద్ద కష్టమేమీ కాదు.

పై విధంగా క్యాన్సర్ పై అవగాహన ను లక్షణాలను చికిత్సను సమాజ సేవలో భాగంగా... ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా - విశాఖ జిల్లా కన్వీనర్ - ప్రజా వైద్యులు - డాక్టరు కుప్పిలి సురేష్ బాబు తెలిపారు.

# మన సంపదలు

## శిష్టకరణాలకోసం శిష్టకరణాలే నడిపిన/నడుపుచున్న పత్రికలు

మన శిష్టకరణాల సమాజాభివృద్ధికి, వారి వ్యక్తిత్వ వికాసానికి, సమాచారానికి దోహదపడేందుకు గత శతాబ్దికాలంగా మనదేశానికి స్వాతంత్ర్యము రాక పూర్వము నుండియు స్ఫూర్తిదాతలు, విజ్ఞానఖనులు, నిస్వార్ధపరులయిన కొంతమంది శిష్టకరణ ప్రముఖులు శిష్టకరణాల కోసమే ప్రత్యేకంగా పత్రికలు స్థాపించి నిర్వహించేవారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి దాతల విరాళాలతోనూ, వారి స్వంత ధనముతోనూ నిర్వహించేవారని తెలుస్తోంది.

1) అటువంటి పత్రికలలో నాకు తెలిసి మొట్టమొదటిది బరంపురం కేంద్రంగా వెలువడిన బంధుసేవ అనే తెలుగుపత్రిక. ఇది ఆ కాలంలో శిష్టకరణకుటుంబాలలో ప్రజాదరణపొందినపత్రిక. అయితే ఆ పత్రిక కాపీలు నాకు లభ్యంకాలేదు. వారు శుక్లనామసంవత్సరం రథోత్సవ ప్రత్యేకసంచిక ముద్రించినట్లు తెలుస్తోంది. అది 1929 సంవత్సరములో ముద్రించారు.

2) అలాగే వివిధ ప్రాంతాలలోని సంఘాలుకూడా వారి సభ్యుల సమాచారం కోసం మాసపత్రికలు ముద్రించడం గురించి విన్నాము. ఆ కోవలోనే గరివిడి శిష్టకరణ సంఘం వారు శిష్టదర్శిని అనే పత్రికను, సాలూరు సంఘం వారు శిష్టదర్శిని అనే పత్రికను నడిపినట్లు తెలుస్తోంది. ఆ పత్రిక కాపీలు నాకు లభ్యంకాలేదు.



3) తదుపరి 2006 వ సంవత్సరంలో మొట్టమొదటిసారి శిష్టప్రతిభ అనే పత్రిక శ్రీ దధిరావు సత్యమూర్తి అనే శిష్టకరణ ప్రముఖునిచే విజయనగరం కేంద్రంగా స్థాపించబడి నిరంతరంగా నడుస్తోంది. (ఫోటోలో శిష్టప్రతిభ ప్రారంభసంచిక చూడగలరు ఆర్.ఎన్. RNI NO APBILO 1494/01/01/2006 TC DT 01-05-2006.)



4) శ్రీకాకుళం కేంద్రంగా 2008 సం. నుండి శ్రీ ఆర్.వి పట్నాయక్ అనే జర్నలిస్టు స్థాపించిన శిష్టకరణం వార్త అనే మాసపత్రిక ముద్రింపబడేది. మరి అది ఇపుడు వస్తోందో లేదో తెలియదు. (ఫోటోలో శిష్టకరణవార్త పత్రిక చూడగలరు.ఆర్.ఎన్ RNI NO APTEL/ 09127/01/2005-TC.)



5) శ్రీకాకుళం కేంద్రంగా శ్రీ సదాశివుని వెంకటసత్యారావు గారు శిష్టకరణ స్వయంసేవ అనే మాసపత్రికను ప్రారంభించడానికి RNI వారి అనుమతిని 06 -09-2001 లో పొందారు. కానీ వారికి లెక్చరర్ గా ప్రభుత్వోద్యోగం రావడం వలన మరి ప్రారంభించబడలేదు. (ఫోటోలో వారికి వచ్చిన అనుమతి లెటరు చూడగలరు)

6) తూర్పు గోదావరి జిల్లా శిష్టకరణ సంఘం, కాకినాడ వారు శ్రీ ఆర్ రవిశంకర్ పట్నాయక్ (9849883359) ఎడిటర్ గా శిష్టకరణవాణి అనే మాసపత్రిక వెలువరించి సభ్యులందరికి అందజేస్తున్నారు.

7) హైదరాబాదు కేంద్రంగా పనిచేస్తున్న శిష్టకరణం ఐక్యవేదిక వారి డిజిటల్ టీమ్ ఆధ్వర్యంలో డిసెంబరు 2020 నెల నుండి క్రమతప్పకుండా తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లో విడివిడిగా సర్వాంగసుందరంగా పూర్తిమల్టికలర్ లో వెలువడుతున్న మాసపత్రిక శిష్టకరణంలేఖ, SISTAKARANAM LEKHA పత్రికలు. అయితే ఇవి డిజిటల్ రూపంలో పిడియఫ్ పత్రికలుగానే వెలువడి అన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపిణీ చేయబడుతున్నాయి. ఈ పత్రిక పూర్తిగా ఉచితంగా అందజేయబడుతోంది. మొదటిసంచిక ఖర్గపూర్ శిష్టకరణ శతాబ్ది సందర్భంగా కవరేజీతో, అలాగే ఏపీలో శిష్టకరణాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు అనే చక్కని వార్తతో వెలువరించడం శుభపరిణామం. ఈ శిష్టకరణం లేఖ ఇంగ్లీషు పత్రిక తెలుగు చదవడంరాని నేటి యువతరంలో, తెలుగేతర రాష్ట్రాలలోని పాఠకులలో గొప్ప పేరుపొందింది. వీరికి ధన్యవాదాలు.

*- సదాశివుని లక్ష్మణరావు*

*విశాఖపట్నం*

*12-3-2024*

## నామ స్మరణ



*Giridhar is a spiritual seeker graced by realized Gurus Shri Badarinayanji and Leslie Temple Thurston.*

హిందూమతంలో చాలామంది అనుసరించే పద్ధతుల్లో ఒకటి నామస్మరణ. ప్రజలు తమకు నచ్చిన దేవత పేరును మళ్ళీ మళ్ళీ స్మరిస్తారు. తమకు నచ్చిన నామాన్ని వారు పదే పదే చెబుతుంటారు. కొందరు దీనిని 108 సార్లు చెప్పవచ్చు లేదా మంగళకరమైన సంఖ్య సార్లు స్మరించవచ్చు. లేదా దేవత పేరును మరల మరల స్మరించడాన్ని వారి జీవితంలో అలవాటు చేసుకోవచ్చు. వారు "ఓం నమశ్శివాయ", లేదా "ఓంనమో నారాయణ", "ఓం శ్రీమాత్రే నమః" లేదా అలాంటి మరేదైనా మంత్రాన్ని పునరావృతం చేయవచ్చు. ఇది బిగ్గరగా లేదా తమ మనస్సులో నిశ్శబ్దంగా చెప్పవచ్చు. పతంజలి యోగ సూత్రాలు, మంత్రం లేదా జపాన్ని నిశ్శబ్దంగా పునరావృతం చేయడం, ఎక్కువ ప్రభావం చూపుతుంది అని తెలుపుతున్నాయి.

చాలా మంది భక్తులు మాల ధరించి, మాలకి ఉన్న పూసలన్ని సార్లు జపాన్ని పునరావృతం చేస్తారు. నామ స్మరణ, భక్తునిలో భక్తిని పెంపొందిస్తుంది. భక్తి లేని సాధన నిజమైన సాధన కాదు. ఎంత అద్వైతంలో పాతుకుపోయిన వ్యక్తి అయినా, ఆచరణాత్మకమైన రోజువారీ ప్రపంచంలో నామస్మరణ ద్వారా భక్తిని పెంపొందించుకోవచ్చు. భక్తి లేకుండా సాధన జరగదు. శరణాగతి పొందడానికి భక్తి సహాయం చేస్తుంది. ముక్తిని పొందడానికి, భక్తి, జ్ఞానం, ధ్యానం మరియు మొదలైన అన్ని మార్గాలను ఆచరిస్తారు. తరచుగా ఒక మార్గం మరొకదానికి ఇంధనం ఇస్తుంది. ఒకరు ధ్యానంతో సంతృప్తంగా భావించినపుడు, జపము చేయాలని సంకల్పించవచ్చు. జపము అనేది మనస్సును నిమగ్నమై ఉంచే ఒక సాధారణ సాధనం, అది మనస్సును ప్రపంచ విషయాలపై సంచరించనివ్వదు. ఈ విధంగా, సాధారణంగా ఒక విషయం నుండి మరొక విషయానికి వెళ్లే మనస్సును వివిధ విషయాలపై తిరగకుండా జపము ద్వారా కేంద్రీకరించబడి ఉండనివ్వవచ్చు. ఎప్పుడూ జపముతో కలిపి సాధన చేసే గుణములని (ధైర్యం, భక్తి, దయ వంటి గుణములు), వెలికి తెచ్చుకోవడానికి జపము త్వరగా సహాయపడుతుంది. భయాన్ని పోగొట్టడానికి జపం చేస్తే, జపం ద్వారా ధైర్యాన్ని పొందుతాడు. జపాన్నిభక్తి పెరగడం కోసం ఆచరిస్తే, జపము ద్వారా భక్తిని పొందుతాడు. ఈ విధంగా జపం దైవిక గుణాలను పొందడంలో సహాయపడుతుంది. ఈ లక్షణాలు, సాధకుని దృష్టిని అతని లక్ష్యం విముక్తిపై కేంద్రీకరించడంలో సహాయపడతాయి.

# మీ మాట!

## పాఠకుల ప్రతిస్పందనలు

మన పత్రికలో నా రచనలు మరియు ప్రొఫైల్ ప్రచురించినందుకు లేఖకు ధన్యవాదాలు. ఇతర కాలమ్స్ కూడా ఆసక్తిగా చదువుతాను.

*- నళిని మంగపతి*

************************************************************************

లేఖ మన కుల సమాజ విషయాలు వివేకవంతంగా మరియు జ్ఞానకృతంగా అందిస్తున్న ఒక అందమైన పత్రిక.

ప్రతి నెలా మా అందరికీ చేరేలా లేఖ కోసం మీరు చేసిన కృషికి, ప్రయత్నాలకు ధన్యవాదాలు.

"గ్రహాన్ని రక్షించడంపై చిన్న ప్రచార సాధనాలు" పై మార్చి 24 లేఖలో మీరు రాసిన వ్యాసం మాకు నచ్చింది. అదొక మధురమైన, సరళమైన సందేశం.

*- మంత్రి ప్రసాద్ నాగ్ పూర్*

************************************************************************

శిష్టకరణం లేఖ టీం నకు అభినందన.

గత కొన్ని ఏళ్లుగా శిష్టకరణం సామాజిక వర్గం ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఏ కార్యక్రమం చేసిన వాటి వివరాలను ప్రతి నెల మొదటి ఆదివారం మన ముందు ఉంచుతున్న లేఖ టీం వారికి మేము హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

మన కులంలో ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్న ప్రతి ఒక్కరి వివరాలను, సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రతి కార్యక్రమం వివరాలను, మనవారు సాధించిన ఘనతను, కీర్తిని, ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా ఉన్న మన శిష్టకరణం బంధువులందరికీ డిజిటల్ మీడియా ద్వారా ఒక చక్కని పత్రిక రూపంలో ప్రచురితం అవుతున్న ఈ బృందానికి ఈ తరం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. భవిష్యత్ తరాలకు ఇది ఒక మార్గదర్శకంగా ఉంటుంది. నెక్స్ట్ జనరేషన్ కి ఇది రిఫరెన్స్ గా పనిచేస్తుంది, అని తెలియజేస్తూ మన లేఖ టీం వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాము.

*- మానాపురం సురేష్ కుమార్, వీరబాబు, రవికాంత్, రమేష్, నరసింగ్, శ్రీనివాసరావు, శ్రీదేవి, గాయత్రి, మానస, వినోద్, మరియు బృందం*

************************************************************************

కర్తవ్యం, బాధ్యత కి సన్నని గీతని చక్కగా గీశారు. నెల నెలకు మన లేఖ అందం ద్విగుణీకృతం అవుతోంది.

*- శ్రవణ్ రాయగడ*

************************************************************************

శుభోదయం అండి. నాకు రవీంద్ర భారతిలో జరిగిన సన్మానం గురించి మన శిష్టకరణం లేఖలో ప్రస్తావించినందుకు చాలా సంతోషం. మీకు చాలా చాలా ధన్యవాదాలు.

*- విష్ణుమహంతి తారక మోహన్ రావు, భద్రాచలం*

************************************************************************

సర్, ఈనెల లేఖ మొదటి పేజీలో "ఒక గొప్ప అవకాశం" శీర్షిక ఉద్దేశం నాకు పూర్తిగా అర్థం కాలేదు.

ముద్రించిన 13 ఫోటోలు విభిన్న రకాల వ్యక్తులు లేదా వ్యవస్థలు అందరినీ కలుపుకోగలగటం అనా? లేక శతజయంతి ఉత్సవాలకు ప్రధాన కారకులు అనా? రెండవది అయితే, దాన్ని ప్రతిపాదించేవారు లేదా దానిని ఆమోదించేవారు వారెవరూ కాదు.

అఫ్కోర్స్ ఇలా అన్నానని ఏమను కోకండి. తెలుసుకోవడానికి మాత్రమే అడిగా.

*- బెహరా నాగభూషణరావు,*
*ఏ.ఐ.ఎస్.కే.ఏ. ఆర్గనైజింగ్ సెక్రటరీ*

**లేఖ స్పందన:**

మొదటిదే... వివిధ సంఘాలు/వ్యవస్థలకు ప్రాతినిథ్యం వహిస్తున్న అందరూ కలసి రావాలని. ఎవరు ప్రతిపాదించారని కాదు... అందరూ ఆమోదించాలని.

# ఐక్యవేదిక విశేషాలు




## రొక్కము గురించి తర్కించుదాం!

4 సంవత్సరాల ఉనికిలో ఉన్న శిష్టకరణం ఐక్యవేదిక యొక్క ఒక ముఖ్యమైన లక్షణం ఏమిటంటే, మేము ఎప్పుడూ డబ్బు గురించి మాట్లాడలేదు!

మా న్యూస్ లెటర్ 'లేఖ' 3 సంవత్సరాలకు పైగా నడుస్తోంది, మేము అనేక కార్యక్రమాలను నిర్వహించాము - ఆన్లైన్లో పండుగ వేడుకల నుండి భౌతిక కార్యక్రమాల వరకు, మా వెబ్సైట్, వివాహ వేదిక మరియు ఇతర సోషల్ మీడియా ఎంగేజ్మెంట్తో మేము ఇంటర్నెట్లో గుర్తించదగిన ఉనికిని కలిగి ఉన్నాము. సాధారణంగా డబ్బు ఖర్చు అయ్యే ఈ కార్యకలాపాలన్నీ మా బృందం యొక్క నిస్వార్థ సేవా దృక్పథం కారణంగా సాధ్యమయ్యాయని మేము గర్విస్తున్నాము. కొన్ని అనివార్య ఖర్చులు ఉన్న చోట, బృందంలో ఎవరో ఒకరు వ్యక్తిగత స్థాయిలో భరిస్తారు. మా సేవలను గుర్తించి, వివిధ వర్గాల నుండి మాకు అనేక ఆర్థిక సహాయం ఆఫర్లు వచ్చాయి, కానీ మేము వాటిని సున్నితంగా తిరస్కరించాము.

ఇప్పుడు తాజాగా “లేఖ ఏన్యువల్ అవార్డ్స్” కార్యక్రమంతో డబ్బు గురించి మాట్లాడకూడదనే తన స్వీయ సంకెళ్లను విచ్ఛిన్నం చేయబోతోంది శిష్టకరణం ఐక్యవేదిక! ఇలాంటి ఈవెంట్ లో ట్రోఫీలు కొనుక్కోవడానికి డబ్బు కావాలి. ఇది కనీసం సగం రోజు కార్యక్రమం, ఆహార పానీయాల ఏర్పాట్లకు డబ్బు ఖర్చవుతుంది; అవార్డు గ్రహీతలు భారతదేశం నలుమూలలకు వస్తారు మరియు వారి ప్రయాణ ఖర్చులు కాకున్నా, వసతి ఏర్పాట్లకు డబ్బు ఖర్చవుతుంది! ఇందుకై ఒక సమగ్ర బడ్జెట్ కసరత్తును చేపడుతున్నాం. స్పాన్సర్ షిప్ ల నుంచి డోనర్ పాస్ ల వరకు వివిధ రకాల వనరుల నుంచి నిధులను సమీకరించే ప్రణాళికతో ముందుకు వెళతాము. మాకు వచ్చిన లేదా మేము ఖర్చు చేసిన ప్రతి పైసా విషయంలో పూర్తిగా పారదర్శకంగా ఉంటూ, వివరాలు ఆర్థిక నివేదికలలో, మా వెబ్సైట్ లో, మరియు 'లేఖ' ద్వారా ప్రచురిస్తాము.

కాబట్టి, ప్రియమైన బంధువులారా, మాకు మీ శుభాకాంక్షలు కావాలి - ఈ విషయంలో మద్దతుకై త్వరలో మా అభ్యర్థనలు వింటారు - "లేఖ ఏన్యువల్ అవార్డ్స్" అనే ఈ విప్లవాత్మక భావనను నిజం చేద్దాం.

### లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జన్నుమహంతి చంద్రబాబు (80748 00939) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఆదివిష్ణు వందన (80560 18566) |
| ఉప సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| ఉప ప్రచురణకర్త | : | దళమంతరావు శిల్ప |
| సహ సంపాదకులు | : | మంత్రి నరసింహారావు (87127 15448) |
| | | ఆవిలాల శ్రీధర్ (7075735811) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| గౌరవ సంపాదకులు | : | సదాశివుని లక్ష్మణరావు (92477 83307) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | శేఖరమంత్రి నరహరినాథ్ (98814 03533) |

### అంతర్జాలంలో ఐక్యవేదిక

| | |
|---|---|
| https://skiv.online<br>https://sistakaranam.org | కో-ఆర్డినేటర్:<br>భరత్ వికాస్ ((71717 82976 |
| https://skiv.online/<br>VivahaVedika | కో-ఆర్డినేటర్:<br>నరేష్ డి (96405 67625) |
| https://www.facebook.com/<br>sistakaranam.community | కో-ఆర్డినేటర్:<br>యజ్ఞ వివేక్ (63018 56878) |